News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :58 | ఖమ్మం | సోమవారం, ఏప్రిల్ 15, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# బెయిల్ వస్తది.. ధైర్యంగా ఉండు!

కవితకు భరోసా ఇచ్చిన కేటీఆర్.. సీబీఐ కస్టడీలో వసతులు, విచారణపై ఆరా

35 నిమిషాల పాటు పలు అంశాలపై చర్చ

కేటీఆర్ వెంట బావ అనిల్, న్యాయవాది మోహిత్

ముగిసిన సీబీఐ కస్టడీ.. నేడు మళ్లీ కోర్టుకు కవిత



సీకే న్యూస్ హైదరాబాద్ : ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టై సీబీఐ కస్టడీలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆమె సోదరుడు కేటీఆర్ కలిశారు. కవిత భర్త అనిల్, న్యాయవాది మోహిత్ రావు, వ్యక్తిగత సహాయకుడు శరత్‌తో కలిసి ఢిల్లీలోని సీబీఐ కార్యాలయానికి వెళ్లిన కేటీఆర్.. కవితతో ములాఖత్ అయ్యారు. ఆదివారం సాయంత్రం 5:45 గంటలకు సీబీఐ కార్యాలయంలోకి వెళ్లి న కేటీఆర్.. 7:40 గంటలకు బయటకు వచ్చారు. అయితే, కవితతో 35 నిమిషాల పాటు వీరి భేటీ

వివరాలు 2లో..

# అంబేద్కర్ పోరాట యోధుడు

## జాతి నిర్మాణంలో ఆయనదే కీ రోల్

మహనీయుడు చూపిన మార్గంలో పయనిద్దాం

అదే మనమిచ్చే అసలైన నివాళి

సీఎం రేవంత్ రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా రాజ్యాంగ నిర్మాత జయంతి ఉత్సవాలు



సీకే న్యూస్ హైదరాబాద్ : రాజ్యాంగా నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఏప్రిల్ 14వ తేదీ ఆదివారం అంబేద్కర్ 133వ నివాళులర్పించి జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్ దగ్గర ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు సీఎం రేవంత్ రెడ్డి. ఆయనతోపాటు సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్, పలువురు అంబేద్కర్ కు నివాళి అర్పించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు. ఈరోజు అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ఆయనకు నివాళులర్పిస్తున్నారు.

# తూర్పు, ఉత్తర, దక్షిణ భారతావనికి కూడా బుల్లెట్ రైళ్లు



- అహ్మదాబాద్-ముంబయి మార్గంలో బుల్లెట్ రైలు పనులు
- మిగతా ప్రాంతాలకు కూడా బుల్లెట్ రైలు సేవల విస్తరణకు కట్టుబడి ఉన్నామన్న మోదీ
- బీజేపీ మేనిఫెస్టో విడుదల సందర్భంగా వ్యాఖ్యలు

వివరాలు 2లో..

# పదేళ్ల అభివృద్ధిపై చర్చకు సిద్ధం



ఖర్గే, రాహుల్ ఎవరొచ్చినా సరే

6గ్యారెంటీలపై రేవంత్ స్పందించాలి

హామీలు ఏమయ్యాయి?: కిషన్‌రెడ్డి

నేడు పార్టీ ఆఫీసులో రైతు దీక్ష

సీకే న్యూస్ హైదరాబాద్ : ప్రధాని మోదీ పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిపై కాంగ్రెసతో చర్చకు సిద్ధమని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే.. ఆ పార్టీ అగ్రనేత రాహుల్

వివరాలు 2లో..

# కావాలని దాడి చేయించుకుని కళ్లు పోగొట్టుకుంటామా?

- నిన్న విజయవాడలో సీఎం జగన్ పై రాయితో దాడి
- ఈ దాడిలో వెల్లంపల్లి కంటికి కూడా గాయం
- టీడీపీ నేతల సానుభూతి తమకు అవసరం లేదన్న వెల్లంపల్లి
- రాజకీయాలు చేయకుండా ఉంటే చాలని వ్యాఖ్యలు



వివరాలు 2లో..

# బీజేపీ సంకల్ప్ పత్ర

మోదీ గ్యారంటీ పేరుతో కాషాయ పార్టీ మేనిఫెస్టో రిలీజ్



- సీఏఏ నుంచి ఒలింపిక్స్ బిడ్డింగ్ వరకు... బీజేపీ మేనిఫెస్టో లోతెంతో చూడండి!
- సంకల్ప పత్ర పేరుతో మేనిఫెస్టో విడుదల చేసిన బీజేపీ
- యువత, మహిళలు, పేదలు, రైతులను దృష్టిలో ఉంచుకుని మేనిఫెస్టోకు రూపకల్పన
- దూరదృష్టితో పలు హామీలకు రూపకల్పన

సీకే న్యూస్ హైదరాబాద్ :ఎన్డీయే కూటమిని నడిపిస్తున్న బీజేపీ ఇవాళ తన ఎన్నికల మేనిఫెస్టో 'సంకల్ప పత్ర'ను ప్రజల ముందుకు తీసుకువచ్చింది. ప్రధాని నరేంద్ర మోదీ ఇందులోని కీలక అంశాలను వివరించారు. ప్రధానంగా దేశానికి మూలస్తంభాలు అనదగ్గ నాలుగు వర్గాలు యువత, మహిళలు, పేదలు,

వివరాలు 2లో..

# 'ఫ్యూచర్ ఆలోచించుకో'

## సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ ఎంపీ కీలక సూచన



సీకే న్యూస్ హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ధర్మపురి అ ర్వింద్ ఆసక్తికర వ్యాఖ్య లు చేశారు. మాములు గా అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్ధవంతుడని.. కానీ కాంగ్రెస్ పార్టీలోనే ఉంటే ఆయన అసమర్ధుడిగా మారిపోతారని.. భవిష్యత్ ఆయన ఆలోచించుకోవాలని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీపై బీఎంపీ ధర్మపురి అర్వింద్ ఫైర్ అయ్యారు. అవినీతి కారణంగా అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని.. అసమర్ధత

వివరాలు 2లో..

# జగన్ ఉంటే తమకు పుట్టగతులు ఉండవనే చంద్రబాబు ఈ దారుణానికి పాల్పడ్డారు



- జగన్‌పై దాడికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు
- పుత్తూరులో అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రి రోజా నిరసన
- చంద్రబాబు దౌర్జన్యం నశించాలని నినాదాలు
- జగన్ మేమంతా సిద్ధం యాత్రలకు వస్తున్న ఆదరణ చూడలేకే దాడులన్న రోజా

వివరాలు 2లో..

# బెయిల్ వస్తది.. ధైర్యంగా ఉండు!

- మొదటి పేజి తరువాయి

కొనసాగినట్లు తెలిసింది. సీబీఐ కస్టడీలో వసతు లు, విచారణ తీరు, ఏయే అంశాలపై విచారణ నడుస్తున్నది, తిహాడ్ జైలులో పరిస్థితి, సీబీఐ అరెస్టు సమాచారం ఎప్పుడు తెలిసింది? కేసు విచారణలో ఈడీ, సీబీఐ వ్యవహరిస్తున్న తీరు, బెయిల్ పిటిషన్ తదితర అంశాలపై వారి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. బెయిల్ వస్తుందని, ధైర్యంగా ఉండాలని కవితకు కేటీఆర్ ధైర్యం చెప్పినట్టు తెలిసింది. వాస్తవానికి శనివారమే కేటీఆర్ ఢిల్లీకి వచ్చి, తిహాడ్ జైలులో కవితను కలవాల్సి ఉంది. అయితే, కవితను సీబీఐ అరెస్టు చేయడం, కస్టడీలోకి తీసుకోవడంతో కేటీఆర్ షెడ్యూల్‌లో మార్పు జరిగింది. ఒకరోజు ఆలస్యంగా ఆదివారం ఆయన కవితను కలిశారు.

**నేడు కోర్టు ముందుకు కవిత**

కవిత సీబీఐ కస్టడీ ఆదివారం సాయంత్రంతో ముగిసింది. దీంతో సోమవారం ఉదయం 10 గంటలకు కవితను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరచనున్నారు. 3 రోజుల కస్టడీలో కవిత వెల్లడించిన పలు అంశాలను సీబీఐ కోర్టుకు చెప్పే అవకాశం ఉంది. విచారణకు కవిత సహకరించలేదని సీబీఐ భావిస్తే.. మరో 3-5 రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని న్యాయమూర్తిని కోరే అవకాశం ఉంది. గతంలో ఈడీ కూడా కవితను రెండు సార్లు కస్టడీలోకి తీసుకుని విచారించింది. ఇప్పుడు సీబీఐ కూడా మరోసారి కస్టడీకి తీసుకుంటుందా? లేదా అనేది ఉత్కంఠగా మారింది. సీబీఐ కస్టడీకి కోర్టు అంగీకరిస్తే కవితను మళ్లీ సీబీఐ హెడ్ ఆఫీసుకు తరలించనున్నారు.

**శరత్ చంద్రారెడ్డిని ఎన్నిసార్లు కలిశారు?**

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో గత రెండేళ్లుగా అనేక ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు సేకరించిన తర్వాత కవితతోపాటు కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈడీ విచారణతో పోలిస్తే సీబీఐ మరికొన్ని అదనపు సాక్ష్యాలను సేకరించింది. కవిత కస్టడీ రిపోర్టులో అనేక విషయాలను బహిర్గతం చేసింది. కేసులో అసలు సూత్రధారి, పాత్రధారి కవితేనని ఆరోపించింది. మద్యం వ్యాపారిని కేజ్రీవాల్‌కు పరిచయం చేసిందే కవితేనని తెలిపింది. ఆదివారం నాటి విచారణలోనూ శరత్ చంద్రారెడ్డికి సంబంధించిన ప్రశ్నలే ఎక్కువగా అడిగినట్టు సమాచారం. శరత్ చంద్రారెడ్డి ఎలా పరిచయం? ఎన్నిసార్లు కలిశారు? అని ప్రశ్నించినట్టు తెలిసింది. మహబూబ్ నగర్‌లో రూ.14 కోట్ల భూమిని బలవంతంగా అమ్మిన విషయంలో శరత్‌చంద్రారెడ్డి వాంగ్మూలంతోపాటు ఇతర సాక్ష్యాలను కవిత ముందు పెట్టి పలు ప్రశ్నలు సంధించినట్లు సమాచారం.

# పదేళ్ల అభివృద్ధిపై చర్చకు సిద్ధం

- మొదటి పేజి తరువాయి

సహా ఎవరు చర్చకు వచ్చినా సిద్ధమని సవాల్ చేశారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అవినీతి, కుటుంబ రాజకీయాలతో మాత్రం తాము పోటీ పడలేమని ఎద్దేవా చేశారు. దేశమంతా ఒకేసారి ఎన్నికలు జరగాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. ఐదేళ్ల తర్వాత జరిగే పార్లమెంటు ఎన్నికలతో పాటే అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలనే ప్రతిపాదన ఉందని చెప్పారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ సాధించిన విజయాలపై రూపొందించిన వికసిత్ భారత్ డిజిటల్ క్యాలెండర్‌ను కిషన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ విడుదల చేసిన సంకల్ప పత్రను విమర్శించే ముందు సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీలపై స్పందించాలని డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ.2,500.. వృద్ధులకు రూ.4వేల పెన్షన్.. దివ్యాంగులకు రూ.6వేల పెన్షన్ ఎప్పుడిస్తారని నిలదీశారు. రూ.5లక్షల విద్యా భరోసా కార్డులు ఏమయ్యాయని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రైతు దీక్ష చేస్తున్నామని కిషన్‌రెడ్డి తెలిపారు. కాగా, బైసాఖీ ఉత్సవాల సందర్భంగా ఆదివారం సికిందరాబాద్‌లోని గురుద్వారాలో కిషన్‌రెడ్డి పూజలు చేశారు. తాను ఏటా ఈ వేడుకలకు వస్తుంటానని.. ఎన్నికల దృష్టితో రాలేదని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా 'ఇంటింటికీ బీజేపీ' కార్యక్రమాన్ని కిషన్‌రెడ్డి సోమవారం ఉదయం హిమాయత్‌నగర్‌లో ప్రారంభిస్తారు.

**19న కిషన్‌రెడ్డి నామినేషన్**

సికిందరాబాద్ ఎంపీగా పోటీ చేస్తున్న కిషన్‌రెడ్డి 19న నామినేషన్ దాఖలు చేయనున్నారు. శుక్రవారం ఉదయం తన సతీమణి కావ్యతో కలిసి అంబర్‌పేట మహంకాళి, శంకరమఠం, బషీర్‌బాగ్ కనకదుర్గ ఆలయం, సికిందరాబాద్ మహంకాళి ఆలయాల్లో కిషన్‌రెడ్డి పూజలు చేస్తారు. అనంతరం ర్యాలీగా ప్యాట్నీ సెంటర్‌లోని మహబూబియా కళాశాల వరకు వెళతారు. అక్కడి నుంచి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో కలిసి జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ పత్రాలను దాఖలు చేస్తారు.

**అవినీతి నిర్మూలనకు మోదీ గ్యారెంటీ: సంజయ్**

ప్రధానిగా మోదీ మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత అవినీతి నిర్మూలనపై కేంద్రం కార్యాచరణ ఉండబోతోందని బీజేపీ జాతీయ

ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ వెల్లడించారు. అవినీతి నిర్మూలనకు నిరంతర నిఘా, పటిష్ఠమైన చర్యలకు ప్రధాని మోదీ గ్యారెంటీ అని ప్రకటించారు. పేదల అభ్యున్నతి లక్ష్యంగా పార్టీ నాయకత్వం మ్యానిఫెస్టో ప్రకటించిందని తెలిపారు.

## జగన్ పై దాడిని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో వైసీపీ నాయకులు నిరసన



**14ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య)** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై దాడికి నిరసనగా దర్శి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆదేశాలతో నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు.. తాళ్లూరు మండలం లోని తూర్పు గంగవరం వైసీపీ పార్టీ కార్యాలయం లో ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రంలో జగనన్నకు వస్తున్న ఆదరణ చూసి చంద్రబాబు ఆయన టీం ఇటువంటి భౌతిక దాడులకు దిగుతున్నారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రజలు వైఎస్ఆర్సిపి వైపే ఉండడంతో అది చూసి ఓర్వలేక ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారు అన్నారు. జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలు వైసిపి వైపే ఉన్నారని, మరోసారి రాష్ట్రంలో వైసిపి జెండా ఎగరడం కాయమన్నారు. ఎన్ని దాడులకు పాల్పడిన ఎన్ని కుతంత్రాలు పన్నినా వైఎస్ఆర్సిపి కార్యకర్తలు బెదిరే వారు కాదని, ఓటు అనే ఆయుధంతో చంద్రబాబును ఆయన టీంను రాష్ట్రం నుండి తరిమికొట్టాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిరసన కార్యక్రమంలో తాళ్లూరు మండల వైసిపి నాయకులు తాళ్లూరు మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు తూము సుబ్బారెడ్డి తాళ్లూరు జడ్పీటీసీ మారం వెంకట రెడ్డి వైస్ ఎంపీపీ లు వెంకటేశ్వర రెడ్డి మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి జేసీస్ కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి తాళ్లూరు ఎక్స్ ఎంపీపీ లు మధుసూదన్ రెడ్డి మోషే సొసైటీ అధ్యక్షులు యలమందారెడ్డి జయరామి ఎంపీటీసీలు సర్పంచులు ఇంద్రసేనా రెడ్డి ఐవి సుబ్బారెడ్డి గారు మంచాల వెంకటేశ్వరరెడ్డి గారు వెంకటరామిరెడ్డి గారు తాళ్లూరు ఎంపీటీసీ ప్రభుదాస్ తాళ్లూరు కోఆప్షన్ కరిముళ్ళ సుమలతశ్రీకాంత్ రెడ్డి చార్లెస్ మందాశంసన్ గారు వెంకటేశ్వర్లు వెంకటరామిరెడ్డి వ?

## తూర్పు, ఉత్తర, దక్షిణ భారతావనికి కూడా బుల్లెట్ రైళ్లు

ప్రస్తుతం అహ్మదాబాద్-ముంబయి మార్గంలో బుల్లెట్ రైలు కారిడార్ పనులు జరుగుతున్నాయి. అయితే, తూర్పు, ఉత్తర, దక్షిణ భారతావనికి కూడా బుల్లెట్ రైళ్లు రానున్నాయని, త్వరలోనే సర్వే ప్రకియ ప్రారంభం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఇవాళ ఆయన బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసిన అనంతరం ఈ విషయం తెలిపారు. అహ్మదాబాద్-ముంబయి మార్గంలో బుల్లెట్ రైలు పనులు శరవేగంగా సాగుతున్నాయని, తూర్పు, ఉత్తర, దక్షిణ భారతదేశంలోనూ బుల్లెట్ రైలు సేవలు విస్తరించేందుకు బీజేపీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అంతేకాదు, వందేభారత్ రైళ్ల సేవలను దేశంలోని ప్రతి మూలకు పొడిగిస్తామని చెప్పారు.

## 'ఫ్యూచర్ ఆలోచించుకో'

- మొదటి పేజి తరువాయి

పాలనతో నెక్స్ట్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందని జోస్యం చెప్పారు. రాష్ట్రంలోని రైతుల కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని.. కేవలం రాజకీయాలపై దృష్టి పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను దగా చేశారని నిప్పులు చెరిగారు. ఫోన్ ట్యాపింగ్ కేసును హడావుడి చేస్తూ రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్‌కు దేశంలో భవిష్యత్ లేదని ఎద్దేవా చేశారు. కాగా, పార్లమెంట్ ఎన్నికల తర్వాత సీఎం రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్తారని బీజేపీ నేతలు వ్యాఖ్యానిస్తోన్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అయితే బహిరంగ వేదికల్లోనే పార్లమెంట్ ఎన్నికల తర్వాత సీఎం రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్లడం ఖాయమని ఆరోపణలు చేస్తున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సమర్థుడని.. ఆయన భవిష్యత్ ఆలోచించుకోవాలని బీజేపీ ఎంపీ అర్వింద్ అనడం పొలిటికల్ సర్కిల్‌లో చర్చనీయాంశంగా మారింది.

## నవరత్నాలే బడుగు బలహీన వర్గాలకు అండ బాలినేని శచీదేవి



**14ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య)** ఆదివారం ఒంగోలు లో ని స్థానిక 37వ డివిజన్ పరిధిలోని సుజాతనగర్ నందు మహిళలతో మమేకం స్త్రీ శక్తి తో శచీదేవి , బాలినేని శచీదేవి మరియు బాలినేని శ్రీ కావ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి గడపకు తిరుగుతూ స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఇప్పటివరకు డివిజన్లో జరిగిన అభివృద్ధి పనులు గురించి వివరిస్తూ జరగాల్సిన పనుల గురించి తెలుసుకొని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని అదేవిధంగా గౌరవనీయులు మన ముఖ్యమంత్రి వర్యులైన శ్రీ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్న నవరత్న పథకాల గురించి వివరిస్తూ ఈ పథకాలన్నీ కొనసాగాలంటే మరల మన ఒంగోలు నియోజకవర్గానికి శ్రీ బాలినేని శ్రీనివాస రెడ్డి శాసనసభ్యులుగా గెలుపొందించుకొని తద్వారా మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఎన్ను కోవాల్సిన బాధ్యత మన మీద ఉందని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ డివిజన్ అధ్యక్షులు,మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు వాసాన్న అభిమానులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పై రాళ్లతో దాడి..

- మొదటి పేజి తరువాయి

ప్రయత్నించాడు ఒక ఆకతాయి. అయితే, ఆ రాయి వారాహి వాహనానికి దూరంగా పడటంతో కార్యకర్తలు, ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు. ఆ తర్వాత ఆకతాయిని గుర్తించి దేహశుద్ధి చేసిన జనసైనికులు అతన్ని పోలీసులకు అప్పగించారు.తెనాలిలోని సుల్తానాబాద్ నుండి గాంధీ మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. తెనాలిలో ప్రయతిస్తున్న పవన్ కూటమి ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజల ముందు ఉంచనున్నారు. ర్యాలీ అనంతరం పవన్ రైతులు, నిరుద్యోగులతో ముఖాముఖిలో పాల్గొననున్నారు.అయితే, పవన్ కళ్యాణ్ పై రాయితో దాడి ఆకతాయి పనేనా లేక దీని వెనుక ప్రత్యర్థుల హస్తం ఉందా అన్నది తెలియాల్సి ఉంది.

## జగన్ ఉంటే తమకు పుట్టగతులు ఉండవనే చంద్రబాబు ఈ దారుణానికి పాల్పడ్డారు

ఎన్నికల ప్రచారంలో ఉన్న ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన రాయిదాడికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నేతలు నిరసనలకు దిగారు. ఈ క్రమంలో నగరి నియోజకవర్గంలోని పుత్తూరులో అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రి ఆర్కే రోజా నిరసనకు దిగారు. జగన్‌పై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. చంద్రబాబు దౌర్జన్యం నశించాలని నినాదాలు చేశారు. జగన్ చేస్తున్న మేమంతా సిద్ధం బస్సు యాత్రకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే ఈ ఘటనకు పాల్పడ్డారని ఆరోపించారు.

జగన్ అనేవాడు ఉంటే మనకు డిపాజిట్లు కూడా రావని తెలిసి చంద్రబాబు నాయుడే ఈ పనికి పాల్పడ్డారని, జగన్‌పై హత్యాయత్నం చేయించారని ఆరోపించారు. ఈ ఘటనను ఈసీ సీరియస్‌గా తీసుకుని వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ఎవరెవరితో ఈ తప్పు చేయించారో అందరి మీద కేసులు నమోదు చేసి అందరినీ అరెస్ట్ చేయాలని కోరారు. ప్రజాస్వామ్యంలో తాము ఏం చేశామో ప్రజలకు చెప్పి అధికారంలోకి రావాలి కానీ, ఇలా దాడులు చేసి అధికారంలోకి రావాలని చూడడం సరికాదని పేర్కొన్నారు. చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ తమ ప్రసంగాల ద్వారా తప్పుదారిపట్టిన యువతను రెచ్చగొడుతున్నారని రోజా ఆరోపించారు.

## కావాలని దాడి చేయించుకుని కళ్లు పోగొట్టుకుంటామా?

సీఎం జగన్ పై విజయవాడలో జరిగిన రాయి దాడిలో మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు కూడా గాయపడ్డారు. ఈ దాడి ఘటనపై విపక్షాలు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. తాము కావాలనే దాడి చేయించుకున్నామని అంటున్నారని, కావాలని దాడి చేయించుకుని కళ్లు పోగొట్టుకుంటామా? అని మండిపడ్డారు.

ఈ సమయంలో టీడీపీ నేతల సానుభూతి తమకు అవసరం లేదని, వారు ఈ ఘటనపై రాజకీయాలు చేయకుండా ఉంటే చాలని అన్నారు. సీఎంకు నుదుటిపై కాకుండా మరో చోట రాయి తగిలితే పరిస్థితి ఏంటని వెల్లంపల్లి ప్రశ్నించారు.

ఈ వ్యవహారంలో ఎన్నికల సంఘం సమగ్ర విచారణ జరిపితే చంద్రబాబు బండారం వెల్లడవుతుందని అన్నారు. నిన్నటి దాడి ఘటన చూస్తుంటే సీఎంను అంతమొందించే కుట్రలాగా అనిపిస్తోందని, ఈ నేపథ్యంలో, సీఎం జగన్ కు భద్రత పెంచాల్సిన అవసరం ఉందని వెల్లంపల్లి పేర్కొన్నారు.

**పోలీసులకు ఫిర్యాదు చేసిన వెల్లంపల్లి**

రాయితో దాడి ఘటనలో తన కంటికి కూడా గాయమైందని ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు వెల్లడించారు. తన కనుగుడ్డుపై గీతలు పడ్డాయని, భద్రతా సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించారని చెప్పారు. తదుపరి చికిత్స తీసుకుంటానని తెలిపారు. ఈ ఘటనపై విజయవాడ సింగ్ నగర్ పోలీసులకు వెల్లంపల్లి ఫిర్యాదు చేశారు. పోలీసులు సెక్షన్ 307 కింద నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు.

## బీజేపీ సంకల్ప్ పత్ర

- మొదటి పేజి తరువాయి

రైతులను సంతృప్తిపరిచేలా మేనిఫెస్టోకు రూపకల్పన చేసినట్టు తెలుస్తోంది. 14 ముఖ్యమైన హామీలతో కూడిన బీజేపీ మేనిఫెస్టో నిశితంగా పరిశీలిస్తే... దూరదృష్టితో అనేక హామీలను పొందుపరిచినట్టు అర్థమవుతుంది. సీఏఏ, ఒక దేశం ఒకే ఎన్నిక, జాతీయ విద్యా విధానం, ఒలింపిక్ ఎన్నికల బిడ్డింగ్ వంటి అంశాలను మేనిఫెస్టోలో ప్రస్తావించారు.

**బీజేపీ సంకల్ప పత్రలో ఉన్న కీలక అంశాలు...**

చైనా, పాకిస్థాన్, మయన్మార్ సరిహద్దుల పొడవునా మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగవంతం. సాంకేతిక పరిజ్ఞానం సాయంతో సరిహద్దు కంచెల అభివృద్ధి.

కేవలం ఒక్క దశాబ్ద కాలంలో భారత్ 11 నుంచి 5వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. ఇప్పుడు భారత్ ను ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలపడమే బీజేపీ లక్ష్యం.

2036 ఒలింపిక్స్ ఆతిథ్య హక్కులు భారత్ చేజిక్కించుకునేందుకు ప్రణాళిక బద్ధ కృషి.

సీఏఏ (పౌరసత్వ సవరణ చట్టం) అమలుకు బీజేపీ కట్టుబడి ఉంది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 ప్రకారం ఉమ్మడి పౌర స్మృతి అమలు చేస్తాం.

ఒకే దేశం ఒకే ఎన్నిక మా నినాదం... ఇప్పటికే దీని సాధ్యాసాధ్యాలపై కమిటీ వేశాం. కమిటీ సిఫారసులు వచ్చాక కార్యాచరణ ఉంటుంది.

దేశంలో ఉన్నతస్థాయి విద్యాప్రమాణాలకు వేదికలుగా ఉన్న ఐఐటీ, ఐఐఎం, ఏఐఐఎంఎస్ వంటి జాతీయస్థాయి విద్యా సంస్థలను మరింత బలోపేతం చేస్తాం. వాటికి నిధుల కేటాయింపు, సామర్థ్యం పెంపు, మౌలికసదుపాయాల వృద్ధి, పరిశోధనలకు ప్రత్యేక నిధులు అందిస్తాం.

పీఎం గరీబ్ కల్యాణ్ యోజన కింద మరో ఐదేళ్ల పాటు 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్.

పేద కుటుంబాలకు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద ఉచిత విద్యుత్ అందిస్తాం.

పారిశ్రామిక, వాణిజ్య కేంద్రాల సమీపంలో మహిళల కోసం హాస్టళ్ల నిర్మాణం... మహిళల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత.

పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలు తదితర చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెంచడం కోసం నారీ శక్తి వందన్ అభియాన్ పథకం.

నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందేలా ఆయుష్మాన్ భారత్ పథకం పరిధిలోకి దేశంలోని అందరు వృద్ధులు.

రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద అందించే రూ.6000 ఆర్థికసాయం కొనసాగింపు.

## 'నేను రెడీ.. ఎవరొస్తారో రండి'..

- మొదటి పేజి తరువాయి

హామీలను అమలు చేయని కాంగ్రెస్‌కు ఎన్నికల్లో గ్యారంటీగా ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ, పంట బోనస్ ఇచ్చిన తర్వాతే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్లు అడగాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్ మెజార్టీ ఎంపీ సీట్లు గెలిస్తే రాష్ట్రం కోసం ఢిల్లీలో పోరాడతామని చెప్పారు. బీఆర్ఎస్ ఎక్కువ ఎంపీ సీట్లు గెలుస్తేనే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఈ సందర్భంగా హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి!!





**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 14:**ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు కొలనుపాక జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి అనాధలకు అరటి పళ్ళు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించినటువంటి వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు.ఓటు ద్వారా రాజ్యాధికారాన్ని చేజిక్కించుకునేందుకు అవకాశం కల్పించాడని అన్నారు.రూపుమాపడం కోసం ఎన్నో అవమానాలను ఎదుర్కొని విద్య ద్వారానే బ్రతుకుమారుతదని అందరికీ విద్యా అవకాశాలు దక్కాలని తన జీవితాంతం జ్ఞానం కోసమే పరితపించాడని కొనియాడారు.దేశానికి రిజర్వ్ బ్యాంకు సృష్టించిన గొప్ప మహనీయుడని కొనియాడారు అందరికీ సమాన హక్కులు దక్కాలని కులమతాలు రూపుమాపాలని పరితపించాలని కొనియాడారు.కావున అంబేద్కర్ ఆశించిన ఆశయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని భారత కరెన్సీ పై అంబేద్కర్ ప్రతిమను ముద్రించాలని డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగం నేడు ప్రమాదంలో ఉందని భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరు మీద ఉందని రాజ్యాంగ రక్షణ కోసం మేధావులు బహుజనులు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు నేతలు మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి జై భీమ్ యూత్ గౌరవాధ్యక్షులు గడ్డం నాగరాజు అధ్యక్ష వహించగా ఎంపీపీ గంధ మల్ల అశోక్ సర్పంచ్ మాజీ సర్పంచులు ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి బక్క రాంప్రసాద్ మోత్కూరి ఐలయ్య టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరాజు బహుజన నాయకులు తుంగ కుమార్ టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జంగా స్వామి గొట్టం విజయేందర్ రెడ్డి రజక సంఘం అధ్యక్షులు మామిడాల బాల మల్లేష్ ప్రముఖులు ఏ రఘుపతి రెడ్డి భీమగోని సంతోష్ గౌడ్ గాదె సోమిరెడ్డి ఈనాడురిపోర్టర్ పి మాధవరెడ్డిబండ పెల్లి మహేష్ ముదిరాజ్ ఎంప్లాయిస్ యూనియను జిల్లా అధ్యక్షులు గుర్రాల బాలకృష్ణయువజన నాయకులు భానుచందర్ ఆరె పాండుబండపల్లి మహేష, సొంటెం మహేష, సొంటెం ప్రవీను,చాదరాజు గుర్రాల బాలరాజ్ జంగా రవి మిట్టపల్లి వీరస్వామి ఏదునూరి భాస్కర్,తేరాల సిద్దు జై భీమ్ యూత్ అధ్యక్షులు బల్లెపు సంపత్ కుమార్ సభ్యులు మేకల చంద్రశేఖర్ కొంగరి వెంకటేష్ పరుష బంగారయ్య బల్లెపు నాగరాజు మేకల రాజలింగం బల్లెపు శ్రీకాంత్ తమ్ముడి సంపత్ పరుష ఆంజనేయులు మద్దూరు బాలరాజు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య .





**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 14**రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాలవేసి నివాళులర్పించారు..ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..అంబేద్కర్ ఆశయాలను సాధించాలని కోరారు.. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారన్నారు.రాజ్యాంగ నిర్మాతగా దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి భావితారాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప దాశనికుడు మన అంబేద్కర్ అన్నారు.స్వతంత్ర భారతవాని, ప్రజాస్వామ్య పునాదులపై సాంఘిక ఆర్థిక రాజకీయ స్వేచ్ఛాలను ప్రసాదించిన డాక్టర్ అంబేద్కర్ గజయంతి సందర్భంగా ఆ మహనీయుడికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగిందని తెలిపారు.

# ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తా టవర్ క్లాక్ కు జీ ఎస్ రాయులుగా నామకరణం చేస్తా టిడిపి అభ్యర్థి పాశం సునీల్ కుమార్

**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (13-04-2024)**

టిడిపి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ స్థానికుడు ను మీ కు అందుబాటులో ఉంటా – తనను ఆదరించండి

రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే టిడిపిని గెలిపించాలి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీ తో గెలిపించాలి బిజెపి నియోజక వర్గ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి

స్థానికుడు సునీల్ కుమార్ ను గెలిపించాలి టిడిపి నాయకులు కనుమూరి హరిచంద్రా రెడ్డి

ఆర్య వైశ్యులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

జిల్లా అర్య వైశ్య ప్రముఖులు షన్ముగం గూడూరు పట్టణంలోని ఆర్యవైశ్యుల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం రాత్రి స్థానిక జిఎస్ రాయల్ కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య ప్రముఖులు సోమిశెట్టి చెంచురామయ్య ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఆర్యవైశ్య నాయకులు శేగు షణ్ముగం, బిజెపి గూడూరు నియోజకవర్గ కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, టిడిపి నాయకులు కనుమూరు హరిచంద్ర రెడ్డి,, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్, గూడూరు పట్టణ బిజెపి అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు లు పాల్గొన్నారు.గూడూరు నియోజక వర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి



సునీల్ కుమార్ మాట్లాడుతూ స్తానికుడుని మీకు అందుబాటులో ఉంటా మీ అందరి అభ్యున్నతి కి కృషి చేస్తా ను నన్ను ఆదరించండి సునీల్ కుమార్ అభ్యర్థించారు.ఎమ్మెల్యేగా తనను,ఎంపి గా వరప్రసాద్ రావును భారీ మెజార్టీ తో గెలిపించాలన్నారు.

టిడిపి నాయకులు కనుమూరి హరిచంద్ర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అరాచక పాలన అంతం కావాలంటే టిడిపి ని ఆదరించి స్థానికుడు పాశిం సునీల్ కుమార్ ను ఎమ్మెల్యే గా,చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయుకులు శీలం కిరణ్ కుమార్,భాస్కర్ రెడ్డి,పట్టణాధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,రహీమ్, అర్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు

**రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ఏర్పాటు: రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**సి.కె న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతికుమార్ కన్నూరి) ఏప్రిల్ 14:**పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు మంథని చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల్లో వారి ప్రావిణ్యతను పెంచడం కోసం ప్రత్యేకంగా రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నామని, ఎన్నికల నియమావళి అనుసరించి ఆలస్యం జరుగుతున్నదని అన్నారు. హైదరాబాద్ నుండి ప్రతి నియోజకవర్గంలో కోచింగ్ సెంటర్లకు వీడియోలు, ఆడియోల ద్వారా కోచింగ్ ప్రక్రియను ఏర్పాటు చేయాలనే ఆలోచన తో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరున విద్యను అందించాలనే ఆలోచన మేరకు ఈ నాలెడ్జ్ సెంటర్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవతో ఏర్పాటు చేయబోతున్నాం అన్నారు. కొన్ని పార్టీలు రాజ్యాంగాన్ని వారికి అనుగుణంగా మార్చాలనే ఆలోచన చేస్తున్నాయన్నారు.గత పది సంవత్సరాలపాటు అంబేద్కర్ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవస్థను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. రాజ్యాంగ స్ఫూర్తితో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ పిలుపుమేరకు ఈ రాష్ట్రంలో నవసమాజం, సమానత్వంతో పరిపాలనలో పూర్తిస్థాయిలో ముందుకు వెళ్తున్నామని మంత్రి వర్యులు శ్రీధర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# నాగర్ కర్నూల్ లో ఆర్ఎస్పి వైపే చూస్తున్న జనం

- కాంగ్రెస్ కు మాదిగలు ఓటు వేసే స్థితిలో లేరు
- నాగర్ కర్నూల్ మాత్రమే కాదు మిగతా రెండు స్థానాలలో కూడా
- 80 లక్షల మంది మాదిగ సామాజిక వర్గ ప్రజలు ఉన్నారు
- వందకు వంద శాతం ఆర్ఎస్పి ని గెలిపిస్తాం
- మాదిగలంతా కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది
- రేవంత్ రెడ్డి పై మండిపడుతున్న మాదిగలు
- ఆర్ఎస్పి నీ పార్లమెంట్ కు పంపుతాం



**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:**నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధి అయిన కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న ఓటర్లు ఈసారి కచ్చితంగా మాజీ ఐపీఎస్ మరియు బీఆర్ఎస్ నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించాలన్న గుసగుసలు ఆ పరిధిలో ఎక్కువ మొత్తంలోనే వినబడుతున్నాయి ఎందుకంటే ఆయన గురుకులాలలో కార్యదర్శిగా ఉన్నప్పుడు ఎంతో మంది పేద విద్యార్థులను ఆదుకొని ఉన్నత స్థాయికి ఎదిగేలా చేసిన గొప్ప నాయకుడు అంటూ, ఎందరో విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయం ఆయన గెలుపుకై ఆలోచిస్తున్నారనీ ఆ నియోజకవర్గ ప్రజలు మరియు ఆ పార్లమెంటు పరిధిలోని మిగతా ఆరు నియోజకవర్గాలు కూడా ఇదే ఆలోచనతో ఉన్నాయన్న ప్రచారం చాలా స్పష్టంగా వినబడుతుంది . ప్రస్తుతం మాజీ ఐపీఎస్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, మిగతా పార్టీల అభ్యర్థుల కంటే పది అడుగుల ముందే ప్రచారంలో ఉంటూ ప్రజల్లో చైతన్యం నింపుతూ నాగర్కర్నూల్ ఎంపీ సీటును కైవసం చేసుకోవాలన్న ఆలోచనతో ఉన్నారనీ ,ఎంతో మంది విద్యార్థులను ఇంతకుముందే స్వేరో ఫౌండేషన్ ద్వారా తన వైపు తిప్పుకున్న ఆయన ఈసారి ఈజీగా నాగర్ కర్నూల్ ఎంపీగా గెలుస్తానన్న ఆశతో ప్రజల్లోకి దూసుకెళ్తున్నాడు నాగర్ కర్నూల్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలు నాగర్ కర్నూల్ ఎంపీగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను కచ్చితంగా గెలిపించుకుంటాము అని వందకు కు వంద శాతం చెప్పుకుంటున్నారు అన్న విషయం జోరుగా ప్రచారంలో కనబడుతుంది

**మాదిగలు కాంగ్రెస్ కు ఓటు వేసే స్థితిలో లేరు...**

మాదిగలను మోసం చేసిన రేవంత్ రెడ్డి

మూడు ఎస్సి స్థానాలలో ఒక్కటి కూడా మాదిగలకు ఇవ్వని పరిస్థితి

కాంగ్రెస్ ను చిత్తుగా ఓడిస్తాం అంటున్న మాదిగలు

**రేవంత్ రెడ్డి ప్రజా పాలన అంటే ఇదేనా..?**

అని ప్రశ్నిస్తున్న మాదిగలు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మూడు ఎస్సి సామాజిక వర్గానికి చెందిన ఎంపీ సీట్లు ఉంటే ఒక్క సీటు కూడా మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వకపోవడంతో అక్కడ ఉన్న మాదిగలు నిరాశకు గురయ్యారని ఈ పార్లమెంటు ఎలక్షన్లో మాదిగలు ఒక్కరు కూడా కాంగ్రెస్ కు ఓటు వేసే ఛాన్స్ లేదని స్పష్టంగా కనబడుతుంది నాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీ అభ్యర్థిగా నిలబడ్డ మల్లురవి స్థానికుడు కాకపోవడంతో ఆయనకు టికెట్ ఇచ్చినందున కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాదిగలు నిరాశకు గురయ్యారు ఇక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి కి సొంత పార్టీలో ఉన్న మాదిగలు ఓటు వేసే ఛాన్స్ లేదని అర్థం అయిపోయింది మల్లు రవికి మాదిగలు ఒక్కరు కూడా ఓటు వేయడన్న విషయం క్లారిటీ అయిపోయింది ఇక మల్లురవి గెలుపు ఎంత వరకో వేచి చూడాల్సిందే.

**బిజెపి వైపే చూడని నాగర్ కర్నూల్ పార్లమెంట్ ప్రజలు**

ఆ పరిధిలోని బిజెపి అభ్యర్థి అయిన మాజీ ఎంపీ రాములు కుమారుడు భరత్ ప్రసాద్ రాజకీయ అనుభవం లేకపోయినా ఎంతో అంత అనుభవాలతో ముందుకు సాగుదాం అన్న ఆలోచనతో సీనియర్ నాయకులైన వారితో పోటీలో దిగడం అక్కడ చాలా చర్చనీయమైన అంశం ఎలాగైనా ఎంపీగా గెలవాలన్న కసి భరత్ ప్రసాద్ లోపల కనబడుతుందని అక్కడి స్థానికులు చెబుతున్నారు కానీ విషయానికి వస్తే బిజెపి కేంద్రంలో అధికారానికి వస్తే రాజ్యాంగానికి ప్రమాదం అన్న ఆలోచనలో ఉన్న ఎస్సీ సామాజిక వర్గాల ప్రజలు ఎలాగైనా ఈసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాకుండా చూడాలన్న కసి వీరిలో కూడా చాలా గట్టిగానే కనబడుతుంది నాగర్ కర్నూల్ పార్లమెంట్ సీటు ఎవరు కైవసం చేసుకుంటారు చివరి వరకు వేసి చూడాల్సిందే.

# రామగిరి మండలం లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు



**సి.కె న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతికుమార్ కన్నూరి) ఏప్రిల్ 14** రామగిరి మండలం సెంటినరికాలనీ టౌన్ లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 133వ జయంతి సందర్భంగా రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారుఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్, ఎంపీటీసీ కొప్పుల గణపతి,మాజీ ఎంపీటీసీ ఎలువాక ఓదెలు,రామగిరి మండల కన్వీనర్ మహేశ్వరావు,రామిండ్ల మనోహర్%బాజూ%-2 పిట్ సెక్రెటరీ,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఉడత శంకర్,రామగిరి మండలం యూత్ ఉపాధ్యక్షులు గోడిశేల సంతోష్, %చీూఖ×% రామగిరి మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్,మండలం మహిళా అధ్యక్షురాలు పబ్బతి రాధ, మండలం మహిళా ఉపాధ్యక్షురాలు జాగారి రజిత, లద్నాపూర్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు అడ్డూరి ప్రవీణ్ , ఆదివారం పేట గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు కన్నూరి శ్రీకాంత్, %చీూఖ×% నాయకులు బండారి శివ మరియు రామగిరి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా, బాబా సాహెబ్ భీంరావు అంబేద్కర్ జయంతి వేడుకలు



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి...ఏప్రిల్ 14,**

ఇల్లందు నియోజకవర్గం పట్టణ కేంద్రం లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డా, బాబా సాహెబ్ భీంరావు అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు

ఈ సందర్భంగా టౌన్ ప్రెసిడెంట్ డానియల్ మాట్లాడుతూ భారతదేశాన్ని లౌకిక గణతంత్ర ప్రజాస్వామ్యక రాజ్యాంగ తీర్చిదిద్దేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనుసరించిన కార్యచరణ మహోన్నతమైనదని,

డాక్టర్ అంబేద్కర్ దర్శనీకత మూలంగానే రాజ్యాంగబద్ధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైనదని

బాబా సాహెబ్ స్ఫూర్తితోనే తెలంగాణ ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమ కార్యక్రమాలను అమలుపరుస్తున్నదన్నారు

ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదలపల్లి అనసూయ, మండల ప్రెసిడెంట్ పులి సైదులు,టౌన్ జనరల్ సెక్రెటరీ జాఫర్, మడుగు సాంబమూర్తి, మండల్ రాము గారు చిల్ల శ్రీనివాస రావు, బొల్లా సూర్యం, ఉల్లి0గ సతీష్, జీవి భద్రం, ఆర్ ఎం కిరణ్, ఈసం నరసింహారావుతదితరులు పాల్గొన్నారు

# పెద్దపల్లి పార్లమెంటు సీటు గెలుస్తాం

- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు




**సి.కె న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతి కుమార్ కన్నూరి) ఏప్రిల్ 13:** పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికల సమావేశం శివ కిరణ్ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు 25వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీపాదరావు చేసినటువంటి సేవలను గుర్తు చేశారు. అదేవిధంగా శ్రీపాదరావు అడుగుజాడల్లో నడుస్తూ మంథని నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి శ్రీధర్ బాబు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలను ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందని అయినా కూడా కార్యకర్తలు ప్రజలు కాంగ్రెస్ తోనే ఉన్నారన్నారు.ఎవరో వీధి కుక్కలు మొరుగుతూనే ఉంటారు. వారిని ఎవరూ పట్టించుకోవద్దని మనం అధికారంలో ఉన్నామని మన లక్ష్యం అభివృద్ధి ఏ విధంగా చేయాలి ప్రజాసేవే లక్ష్యమని రైతులకు ఏ విధంగా మేలు చేద్దాం, కార్మికులకు ఏ విధంగా మేలు చేద్దాం, విద్యార్థుల భవిష్యత్తు గురించి ఏ విధంగా ఆలోచన చేద్దాం, ఈరోజు ఉపాధి గురించి ఏ విధంగా ఆలోచన చేద్దాం,గ్రామంలో రోడ్లు ఏ విధంగా వేద్దాం, పరిశ్రమము ఏ విధంగా కడదాం అనే లక్ష్యాన్ని ఎవరూ ఆపలేరు అని తెలియజేశారు.

అనంతరం ఎంపీ అభ్యర్థి ని ఉద్దేశించి మాట్లాడుతూ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ను అత్యధిక మెజారి టితో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. యువకుడు చదువుకున్న వ్యక్తి గడ్డం వంశీని గెలిపిస్తే పేద వారికీ సేవ చేస్తారని అన్నాడు. కొన్నేండ్లుగా కాకా కుటుంబం ప్రజా సేవలో ఉంటూ వస్తుందన్నారు. రాబోయే నెల రోజుల పాటు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని చెప్పారు. పెద్దపల్లి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణను గెలిపిస్తే యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు

ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్, పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు, ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామీ, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్, మంథని బ్లాక్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, పట్టణ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఎస్సీ సెల్ మండల, డివిజన్ అధ్యక్షులు, ప్రజలు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా జటప్రోలు గ్రామంలో అంబేద్కర్ జయంతి





**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో ఆదివారం అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి 10000 వేల రూపాయల ఖర్చులతో పెయింట్ వేయించిన గ్రామ యువ నాయకుడు కొల్లి మహానంద్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి గజమాలతో పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయనతో పాటు గ్రామ పెద్దలు యువకులు అంబేద్కర్ కు నినాదాలు ఇస్తూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అలాగే ఈ సందర్భంగా ఆయనను గ్రామ పెద్దలు మరియు యువకులు ఘనంగా సన్మానించడం జరిగింది అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఇలాగే గ్రామం కొరకు మహానంద్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని అంబేద్కర్ జయంతి వేడుకలకు దాతల రూపంలో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారు గ్రామ ప్రజలను కోరారు అలాగే గ్రామంలో ఉన్న మరో యువ నాయకుడు ఎస్.కె షాబుద్దీన్ పుట్టినరోజు ఉన్నందున అంబేద్కర్ జయంతి వేడుకలలోనే ఆయన పుట్టినరోజు ను అంబేద్కర్ విగ్రహం ముందు కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేశారు

# అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన సండ్ర



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** భారత రాజ్యాంగ రూపకర్త,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషిచేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని సత్తుపల్లి పోస్ట్ ఆఫీస్ పక్కనగల అంబేద్కర్ విగ్రహానికి సండ్ర వెంకట వీరయ్య పూలమాలలు వేసి ఆ మహోన్నతమైన వ్యక్తి దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ అతని వేసిన బాటలోనే అందరూ పైనించాలని తెలియజేస్తూ ఘన నివాళులర్పించినరు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పటేల్ గూడెం గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు....





**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 14:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశించిన ఆశయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించినటువంటి వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్య క్రమంలో పటేల్ గూడెం అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు గ్యార నరేష్,గ్యార అశోక్,గ్యార రాజు,బొందుగుల విల్సన్,గ్యార సోమయ్య,గ్యార బిక్షపతి,కోయ నాగరాజు,లింగాల ఆంజనేయులు,గ్యార నర్సయ్య.ల్,బొందుగుల శంషన్,గ్యార ప్రవీణ్,బండ్రు మల్లయ్య.కాల్వ నర్సిరెడ్డి,బొందుగుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు..

# అగ్నిమాపక శాఖ వారోత్సవాలు.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్ .** ప్రతిసంవత్సరం జరిగే అన్నిమాపకశాఖ వారోత్సవలు ఏప్రిల్ 14 నుంచి ఏప్రిల్ 20 వరకు జరుగుతాయని అగ్నిమాపక శాఖ తెలియజేసినారు. ఏప్రిల్ 14 రోజూ న 1944 సంవత్సరంలో ముంబైలో జరిగిన అగ్ని ప్రమదం లో 66 మంది ఫైర్ సిబ్బంది మరణించడం జరిగింది వారి ఆత్మకి శాంతి చేకూరాలని స్థానిక ఫైరస్ప్టేషన్ సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఆతర్వత అన్ని మాపకశాఖ పోస్టర్స్, కరపత్రాలను ప్రజలకి పంచి అగ్ని ప్రమాదంలపై అవహన కార్యక్రమంలో నిర్వహించినారు.

# జార్జి వారసత్వంతో మతోన్మాద విద్వేష పాలనకు వ్యతిరేకంగా పోరాడుదాం-పీ.డీ. ఎస్.యూ.-పి.వై.ఎల్



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 14:** ఉస్మానియా అరుణతార ప్రగతిశీల ఉద్యమ కెరటం పీ.డీ.ఎస్.యూ సంస్థాపకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి ఉద్యమ స్ఫూర్తితో నేడు దేశంలో మోడీ షా కొనసాగిస్తున్న మత విద్వేష విధానాలను ఎదిరించాలని పి.వై.ఎల్. జిల్లా కార్యదర్శి బేజాడి కుమార్, పి.డి.ఎస్.యూ. జిల్లా నాయకులు రాచకొండ ఉదయ్ పిలుపునిచ్చారు.జార్జి అమరత్వానికి 52 ఏళ్ల సందర్భంగా జార్జిరెడ్డి వర్ధంతిని ఆలేరులో నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్, ఉదయ్ లు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమంలో ప్రగతిశీల ఆలోచనలతో, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం గళం ఎత్తి,వారితో మమేకమై ఉస్మానియా విశ్వవిద్యాలయ కేంద్రంగా విద్యా రంగ సమస్యలపై, విద్యార్థి హక్కులకై, విద్యార్థులపై చేస్తున్న మూకదాడులపై తిరుగుబాటు చేసిన విద్యార్థి నాయకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి అని, జార్జిరెడ్డి ఏ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాడో వారే నేడు పాలకులుగా మారి 10 ఏళ్లుగా దేశంలో అరాచక పాలన చేస్తూ, దేశాన్ని విధ్వంసం చేసే విధంగా సంస్కరణలు చేస్తున్నారని, దేశంలో విద్యా వ్యవస్థలోకి కాషాయీకరణకు తెస్తూ, కలిసి చదువుకోవాల్సిన విద్యార్థుల మధ్యలో మతం అనే గోడలు నిర్మిస్తూ విద్యార్థులను విడదీస్తున్న మోడీ విధానాలను విద్యార్థి లోకం ఎదురించాలని, సోదర భావంతో ఉన్న ప్రజల మధ్య బీజేపీ ఆరెస్సెస్ విద్వేషపు అడ్డుగోడలు కడుతూ, దేశభక్తి జాతీయత ముసుగులో పచ్చి పెట్టుబడి దారీ ,కార్పొరేట్ విధానాలను అవలంబిస్తుంది.ప్రజలపై పన్నుల భారం మోపుతూ ప్రజల జీవన స్థితిగతులను దిగజారుస్తుంది.బీజేపీ ప్రభుత్వం నూతన విద్య విధానం 2020 ,నూతన పాఠ్య ప్రణాళిక 2023తో విద్యను పూర్తిగా కార్పొరేటికరణ కాశాయికరణ చేస్తుంది. సిలబస్ లో మతోన్మాద భావజాలాన్ని నింపి విద్యార్థుల మెదళ్లను కలుషితం చేస్తుంది.ప్రతిష్టాత్మక ఐ ఐ టి , త్రిబుల్ ఐటీ లాంటి సంస్థలను ఏ ఒక్కటి కూడా నూతనంగా ఏర్పాటు చేయకుండా , దేశ యూనివర్సిటీల్లో దళిత విద్యార్థులను వ్యవస్థీకృత హత్యలు చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థి లోకం అప్రమత్తంగా ఉండి, ఈ విద్యా వ్యతిరేక విధానాలను ఎదురించాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో డి.తిరుమల్, వేలందర్, అక్షయ్,శివాజీ,అభిషేక్,గౌతమ్,రాకేష్,శివమణి, ప్రవీణ్,గంటా రాజు,జి.చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఎమ్మెల్యే మట్టా దంపతులు.




**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** బహుముఖ ప్రజ్ఞాశాలి,అభినవ మనువు దళితుల వైతాలీకుడు, నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డా " బి. ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ , మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు పూలమాల వేసి నివాళులు అర్పించినరు .

ఈ కార్యక్రమం లో కల్లూరు మండలం, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,కాలనీ వాసూలు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం....మను వాదాన్ని పాతిపెడదాం...!



**సీ కే న్యూస్ ప్రతినిధి పెంట్లవెల్లి:** డి ఈశ్వర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు , ఎస్ హనుమంతు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతినీ ఆదివారం సిఐటియు కెవిపిఎస్ ఆధ్వర్యంలో పెంట్లవెల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర పాటలు పాడి నివాళులర్పించడం జరిగింది. ఆ సందర్భంగా ఈశ్వర్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంత్ లు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం మతోన్మాదాన్ని పాతి పెడదామని వారు పిలుపునిచ్చారు. అంబేద్కర్ భారత రాజ్యాంగం రచించినప్పుడు భారతదేశంలో ఉన్న నూటికి 85 శాతం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగంలో హక్కులు కల్పించి చీకటిలో మగ్గుతున్న జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్ అనీ విద్య ఉద్యోగ రాజకీయ ఆర్థిక రాజకీయా రంగాలలో రిజర్వేషన్స్ కల్పించడం వల్లనే దళిత బహుజనులు అభివృద్ధిలో ముందుకు కొనసాగుతున్నారు. అంటూ దళిత బహుజన అభివృద్ధి భరించలేని కేంద్రంలో అధికారంలో ఉన్న ఆర్ఎస్ఎస్ మతోన్మాద బిజెపి పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి. మను స్మృతి మతోన్మాద రాజ్యాంగాన్ని తీసుకురావాలని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ కుట్రలు చేస్తోంది మణిపూర్ రాష్ట్రం బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళల పైన ఒంటిపై వస్త్రాలు లేకుండా నగ్నంగా చేసి లైంగిక దాడి చేసి చంపబడుతున్నారు బిజెపి ప్రభుత్వంలో ప్రజలకు రక్షణ లేకుండా పోయింది దేశ ప్రజలు రాజకీయాలకతీతంగా భారత రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే మనకు రక్షణ .అందుకు సామాజిక కార్మిక పోరాటాలు నిర్వహించాలని వారుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ యూనియన్ జిల్లా నాయకురాలు శివలీల, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, ఐకెపివివోఏ ల సంఘం నాయకులు మురళి చెన్నమ్మ, అంగన్వాడి యూనియన్ నాయకులు పద్మా వరలక్ష్మి, కెవిపిఎస్ నాయకులు శ్రీనివాసులు, రాజు మమత సిఐటి నాయకులు తిమ్మస్వామి, గోవిందమ్మ,చెన్నమ్మ, దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న బి ఆర్ అంబేద్కర్. జయంతి వేడుకలు.

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు
- సంగిశెట్టి క్రిస్టఫర్




**సి కె. న్యూస్. వలిగొండ. ప్రతినిధి. బాలరాజ్. ఏప్రిల్. 14.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల.కేంద్రంలో. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా .తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో చదువులు చదివి ఈ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని నిర్మించి ఇచ్చారని అన్నారు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో అవమానాలు భరించి ఈ దేశానికి అతి పెద్ద రాజ్యాంగాన్ని అందించి భారతదేశ ప్రజలను విముక్తి చేశాడని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస గౌడ్ .జిల్లా ఉపాధ్యక్షులు ఎం రమేష్, నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య, సాంస్కృతిక జిల్లా కార్యదర్శి మల్లం వెంకటేశం, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గణేష్, బొడిగ సుదర్శన్, నోముల శంకర్, తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు...





**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 14:**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా 23వ వార్డుకు చెందిన జానపద కళాకారుల సమక్షంలో భువనగిరి పట్టణ కేంద్రంలో జిల్లా కేంద్రం ఏరియా హాస్పిటల్ లో అన్నదాన కార్యక్రమం మరియు పండ్లు బెడ్లు ప్యాకెట్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కరకాల రమేష్,బుచ్చల ప్రవీణ్ గోపే రాజు,కరకాల మల్లేష్,కరకాల శివకుమార్,మలగల చందు మరియు తదితరులు పాల్గొన్నారు..

## మిధని లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలు






**సీకే న్యూస్ ప్రతినిధి: (రాజ్ కుమార్) ఏప్రిల్ 14,**మిథని లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కార్మికుల అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎస్.కె ఝు జనరల్ మేనేజర్ పూలమాలవేసి , కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ రామకృష్ణ, లైయిజన్ ఆఫీసర్ ఎస్సీ ఆనంద్ కుమార్, ప్రెసిడెంట్ సుబ్బారావు, జనరల్ సెక్రెటరీ కిష్టయ్య, ట్రెజరర్ చిరంజీవి, రంజిత్ కుమార్, కిర్బీ, సందీప్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు

## అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు...



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 14:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా స్థానిక వైఎస్సార్ గార్డెన్ వద్ద అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించినటువంటి మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు..ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపునూర్ వీరేశం కో కన్వీనర్లు రాచకొండ జనార్ధన్ చెక్కా వెంకటేష్ ఎండి సలీం కామెడి ఉప్పలయ్య కళ్లెపు అడవయ్య వంగరవి కామటికారి అశోక్ గంప కృష్ణ మంచన మల్లేశం ఆంజనేయులు ఎంఏ ఇజాజ్ తదితరులు పాల్గొన్నారు..

## “అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా భీమ్ యాత్ర “



● మహనీయుల విగ్రహాలకు మంగళారతులు పట్టిన మహిళలు





**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 14 :**బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా భువనగిరి జిల్లా కేంద్రంలో మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా భీమ్ యాత్ర నిర్వహించడం జరిగింది.బాబా సాహెబ్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్,మహాత్మ జ్యోతిబాపూలే ఉత్సవ విగ్రహాల ఊరేగింపు స్థానిక హైదరాబాద్ చౌరస్తా నుండి ప్రారంభం అయ్యి నల్లగొండ చౌరస్తా,సమద్ చౌరస్తా,జగ్జీవన్ రామ్ చౌరస్తా మీదుగా పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు యాత్ర కొనసాగిన క్రమంలో స్థానిక ఇందిరానగర్ లో 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక మరియు మహిళలు మహనీయుల విగ్రహాలకు మంగళహారతులు బట్టి నీరంజనం పలకడం జరిగింది.ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు జైభీమ్ నినాదాలు చేస్తూ చురుకుగా పాల్గొన్నారు.

ఈసందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అందించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు దళిత, గిరిజన,బడుగు బలహీన వర్గాలు, మైనార్టీ లు కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈనెల 5వ తేది బాబు జగ్జీవన్ రామ్,11వ తేది మహాత్మా జ్యోతిరావు పూలే,ఆదివారం అంబేద్కర్ జయంతులను పురస్కరించుకుని ప్రతీరోజు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఈకార్యక్రమాలలో పాల్గొని సహకరించిన ప్రతీఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బట్టు రామచంద్రయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, దొనకొండ రాములు, కౌన్సిలర్లు ఈరపాక నర్సింహ , పడిగల రేణుక ప్రదీప్,బండారు రవివర్ధన్,సురుపంగ శివలింగం,కార్తాల శ్రీనివాస్, ఇటుకల దేవేందర్,బర్రె నరేష్,దర్గాయి హరి ప్రసాద్,నాగారం శంకర్,కుతాడి సురేష్,వనం రాజు ముత్యాల జలందర్,పల్లెర్ల రాజు, గ్యాస్ చిన్న,బర్రె ప్రమీల , కర్కాల సుదర్శన్,మైలారం వెంకటేష్ , ఎర్ర మహేష్,బసాని మహేందర్,బుగ్గ మైసయ్య,బండారు అశోక్ , వర్ధన్,నల్ల కృష్ణ, ఆనంద్ ,%వీణ% ఇమ్రాన్, కొల్లూరి రాజు, %వీణ% కరీం, కోళ్ల కృష్ణ, గందమల్ల మనోజ్, వడ్డేపల్లి దాస్, భూషపక మనిషా,ప్రమోద్, దర్గాయి దేవేందర్,లు పాల్గొన్నారు..

## దండోరా, బీసీ సంఘాల ఆధ్వర్యంలో
## డా,,బీ ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** అసమానతలు, దురహంకారంపై అలుపెరుగని పోరాటం.. బాబాసాహెబ్ ఆత్మకూర్ (యం) మండల కేంద్రం లో దండోరా బీసీ సంఘాల ఆధ్వర్యంలో మహానీయ బాబా సాహెబ్ డా,, బీ ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి ని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.

ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికో సొంతం కాదు. ఆయన అందరివాడు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి ప్రజల అవసరాలు, హక్కులను తెలిపిన మహా నాయకుడు. వారికి రిజర్వేషన్లు, హక్కులు కల్పించడమే కాదు.. విధులను కూడా సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎవరెవరికీ ఎంత రిజర్వేషన్ల ఉండాలి.. ఎంత వేతనాలు తీసుకోవాలో, సమాజంలో ఎలా నడుచుకోవాలో రాజ్యాంగంలో క్లుప్తంగా వివరించారని ‘బాబాసాహెబ్’గా ప్రసిద్ధి పొందిన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికతకోసం తన జీవితం చివరి వరకూ పోరాటం చేశారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా అంబేద్కర్ విశేష శ్రమకోర్చి రాజ్యాంగ రచన చేయడం ఆయన జీవితంలో ప్రముఖ ఘట్టం. ధర్మశాస్త్ర పండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నేత, స్వంతంత్ర భారత తొలి న్యాయ మంత్రి, జాతీయోద్యమంలో తొలి దళిత నేత, వృత్తి రీత్యా లాయరు, బౌద్ధుడు, తత్వవేత్త, మానవశాస్త్ర అధ్యయనకర్త, చరిత్రకారుడు, ప్రసంగికుడు, రచయిత, అర్థికవేత్త, పండితుడు, సంపాదకుడు, విప్లవకారుడు, బౌద్ధ ధర్మ పునరుద్ధరణకర్త ఇలా ఆ మహనీయుడి గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే.బాల్యంలో అడుగడుగునా ఛీత్కారాలు, అవమానాలకు గురయి.. పేదరికాన్ని ఎదుర్కొంటూ స్వయంకృషి, స్వీయప్రతిభతో ఎదిగి స్వతంత్ర భారత తొలి కేంద్ర మంత్రి పదవిని అలంకరించేస్థాయికి చేరుకున్నారు అని తన జీవితాంతం అణగారివర్గాల గొంతుకను వినిపించి, వారి సాధికారికతకు అంబేడ్కర్ పాటుపడ్డారు. కొలంబియా వర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ నుంచి అర్ధశాస్త్రంలో గౌరవ డాక్టరేట్లు, అలాగే, ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థల్లో న్యాయ, ఆర్థిక, రాజకీయ శాస్త్రాల్లో పరిశోధనలు చేశారు.

విద్యాభ్యాసం తర్వాత ఆర్థికవేత్తగా, ప్రొఫెసర్‌గా, న్యాయవాదిగా పలు పాత్రలు పోషించారు. తరువాత జాతీయోద్యమంలోకి వచ్చారు. స్వాతంత్రం సిద్ధించిన తర్వాత దళితుల రాజకీయ హక్కులు, సామాజిక స్వేచ్ఛ కోసం పనిచేశారు. రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షుడిగా సేవలందించి ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగం తయారీలో కీలక పాత్ర పోషించారు. అలాగే, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్థాపనలో అంబేడ్కర్ పాత్ర ఉంది. హిల్టన్ యంగ్ కమిటీకి బాబాసాహెబ్ అందించిన భావనతో ఆర్బీఐ ఏర్పాటయ్యిందని

జీవితాంతం అణగారి వర్గాల కోసం పోరాడి, వారికి ఆశాజ్యోతిగా నిలిచారు. తన జీవిత చరమాంకంలో బౌద్ధ మతాన్ని స్వీకరించారు. గౌతమ బుద్ధుని బోధనలకు ప్రభావితమైన అంబేడ్కర్.. బౌద్ధుడిగా మారారు. అంటరానితనంపై ఆయన పూరించిన సమర శంఖం నేటికీ నిప్పు కణికలా జ్వలిస్తూనే ఉంది. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయన అని అటువంటి మహోన్నత వ్యక్తి జయంతి రోజున ఆయనను స్మరించుకోవడం ప్రతి ప్రజాస్వామిక వాది భాధ్యత అని అన్నారు.ఆ మహనీయుడు కలలు గన్న సమ సమాజ స్థాపనకు యస్సి, యస్ టీ, బీసి, మైనార్టీ, అగ్రవర్ణ పేదలు ఏకమై ముందుకు సాగాలని అన్నారు.

ఈ కార్యక్రమం లో యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, బీసి బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ, రాచమల్ల సత్తయ్య నాయి బ్రాహ్మణ, బోడ స్వామి మాల, గట్టు శేఖర్ మాదిగ, మాద సత్తయ్య గౌడ్, గడ్డం వీర స్వామి గౌడ్, శిగ మల్లేష్ గౌడ్, సుక్క రాంచంద్రం మాదిగ, దుప్పెల్లి సుధాకర్ మాదిగ, తుర్కపల్లి మల్లేష్ శాలివాహన, వరికుప్పల కృష్ణ వడ్డెర, గట్టు శివ మాదిగ, గట్టు శరత్ మాదిగ , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలి..

● రెవిన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ డిమాండ్



**సి కే న్యూస్ (సంపత్ ) ఏప్రిల్ 14:** స్థానిక వైయస్సార్ గార్డెన్ వద్ద ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ సమావేశం ఆదివారం రోజున నిర్వహించడం జరిగినది.ఈ సమావేశంలో ఆలేరు అభివృద్ధి జరగాలంటే ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయితే తప్ప వేరే అవకాశం లేదు దీని దృష్టిలో పెట్టుకొని గత ఐదు సంవత్సరాల నుంచి రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించడం జరిగినది.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ పై అధికారిక ప్రకటన చేసి మోసం చేయడం జరిగినది.మొన్న జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాగ్దానం చేయడం జరిగినది.ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వంద రోజులలోపు ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తానని ప్రకటించడం జరిగినది కానీ నాలుగు నెలలు అవుతున్నది ఇంతవరకు ఎలాంటి అధికార ప్రకటన రాలేదు కావున మే నెలలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎమ్మెల్యే ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై స్పష్టమైన వైఖరిని ప్రకటించాలి.అలాగే పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసే అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై స్పష్టమైన వైఖరి ప్రకటించి ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడగాలని రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ తరపున డిమాండ్ చేయుచున్నాము.లేని పక్షంలో మళ్లీ పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తాము.ఈ కార్యక్రమంలో ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం,కో కన్వీనర్లు రాచకొండ జనార్ధన్,చెక్క వెంకటేష్ కల్లెపు అడవయ్య,కేమిడి ఉప్పలయ్య,పంగ రవి,అంజిబాబు, ఆంజనేయులు,ఎండి సలీం, కామిటికారి అశోక్,గంప కృష్ణ మంచన మల్లేశం తదితరులు పాల్గొన్నారు...

## అంబేద్కర్ జయంతి వేడుకలు
## మొగిలిపాక గ్రామం లో.



**సి కె. న్యూస్. వలిగొండ ప్రతినిధి బాలరాజ్ ఏప్రిల్.14.**

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.అంబేద్కర్ ఆశయాలను సాధిస్తామని కుల రహిత సమాజం మా లక్ష్యమని వాళ్ళు ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సెక్రెటరీ మచ్చగిరి,మాజీ ఎంపీటీసీ మొగిలిపాక. మాజీ ఎంపీటీసీ రమేష్ ,సంజీవ, దుర్గా ప్రసాద్,మామిడి సుధాకర్,మచ్చ నవీన్,ఉక్కుర్తి నవీన్, మొగిలిపాక శ్రీకాంత్,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు...



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 14,**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని స్థానిక వైఎస్సార్ గార్డెన్ వద్ద అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించినటువంటి మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు..ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపునుర్ వీరేశం కో కన్వీనర్లు రాచకొండ జనార్ధన్ చెక్కా వెంకటేష్ ఎండి సలీం కామెడీ ఉప్పలయ్య కళ్లెపు అడవయ్య వంగరవి కామటికారి అశోక్ గంప కృష్ణ మంచన మల్లేశం ఆంజనేయులు ఎంఏ ఇజాజ్ తదితరులు పాల్గొన్నారు..

## కృష్ణ మందిరానికి లక్షా పదహారు
## వేల విలువగల తలుపుల వితరణ

**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్**



.సత్తుపల్లిలో పునర్నిర్మితమైన శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయానికి జవహర్ నగర్ నివాసులైన వ్యాసభట్టు శ్రీవాణి 1,16,000 రూపాయల విలువగల ఆలయ ముఖద్వార తలుపులను వితరణ గా అంద చేసారు.తన భర్త వ్యాసభట్టు రామ్ కిరణ్ జ్ఞాపకార్థం ఈ తలుపులను వితరణ చేసినట్లు శ్రీవాణి తెలిపారు.భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలను అందిస్థానని అన్నారు. కమిటీ సభ్యులు ఈ సందర్భంగా శ్రీవాణికి అభినందనలు తెలిపారు.

# ఘనంగా 133వ అంబేద్కర్ జయంతి వేడుకలు.

( సీకే న్యూస్ )యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామంలో అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ఆధ్వర్యంలో.

నిర్వహించినారు. రాజకీయ ప్రముఖులు మాజీ సర్పంచి కీసరి రాంరెడ్డి కాసుల కృష్ణ గౌడ్ జిల్లా నాయకులు బిజెపి పార్టీ మంద నరసింహ. స్కూల్ చైర్మన్ కొమిరి వెంకటేశం. 253వ బూతు అధ్యక్షులు జంగయ్య 224 బూత్ అధ్యక్షులు ఇస్తారు గంగపురం భాస్కరు మండలం ఉపాధ్యక్షులు బిజెపి పార్టీ మాజీ. బిజెపి పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశం నరేష్.పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించినారు వారు మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి పౌరుడు కు ఓటు హక్కు కలిగించిన మహానుభావులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడినారు.

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న. సంఘసంస్కర్త.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి.అంబేద్కర్ కు ఘనంగా జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు



## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జయంతి

పూలమాలలు వేసి నివాళులర్పించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్



చేగుంట ఏప్రిల్ 14 ( సీకే న్యూస్ )భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఆదివారం ఉదయం తూప్రాన్ ఆర్టీసి బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ అంబేద్కర్ గారు కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి., లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడన్నారు. న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశాడన్నారు. మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశాడు. తరువాత భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడన్నారు. 1956లో ఇతను బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధంలోకి మత మార్పిడి చేసుకున్నారు. 1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను ఇతనికి మరణానంతరం ప్రకటించింది. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు. ఇతను చేసిన విశేష కృషికి ఇతని పుట్టినరోజును "అంబేద్కర్ జయంతి"గా జరుపుకుంటారు. 2012లో ది హిస్టరీ ఛానల్, రిలయన్స్ మొబైల్ భాగస్వామ్యంతో అవుట్ లుక్ మ్యాగజైన్ నిర్వహించిన ది గ్రేటెస్ట్ ఇండియన్ పోల్ లో అతను మొదటి స్థానంలో ఎంపికైయ్యాడన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతీ కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్ లు పల్లెర్ల రవీందర్ గుప్త, రామునిగారి శ్రీశైలంగౌడ్,కుమ్మరి రఘుపతి, అంబేద్కర్ సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు యావపూర్ యాదగిరి, మాసాయిపేట యాదగిరి, సర్గల రాములు, పర్శ నర్సింగ్ రావు, సర్గల నర్సింలు, నర్సింగ్ రావు, మహమ్మద్‌అలీ కో ఆప్షన్ నెంబర్, యాదగిరి, నరసింహ, స్వామీ,కృష్ణ, శ్రీనివాస్, మన్నే శ్రీనివాస్, బాయికాడి అంజి, చిన్నిగ్ మల్లిఖార్జున్, బిక్షపతి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి జన్మదిన సందర్భంగా మహా అన్నదానం




సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి.. ..ఏప్రిల్ 14, టేకులపల్లి మండల అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో ఈరోజు టేకులపల్లి కోదండ రామాలయం ప్రాంగణం లో హరి హర పుత్రుడు అయ్యప్ప స్వామి జన్మదిన సందర్భంగా మహా అన్నదానా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు...
ఈ కార్యక్రమం లో టేకులపల్లి మండల అయ్యప్ప భక్త బృంద కమిటీ సభ్యులు , అయ్యప్ప భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని అన్నా ప్రసాదం ను స్వీకరించారు

## అణగారిన వర్గాల ఆశజ్యోతి డా బిఆర్ అంబేద్కర్ కు నివాళులు





సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ప్రపంచ మేధావి అణగారిన వర్గాల ఆశజ్యోతి నవభారత నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పాలాభిషేకలతో పల్లెర్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికి సొంతం కాదు అందరి వారు అణగారిన వర్గాలకు రిజర్వేషన్ కలిపించి ప్రతిఒక్కరికి ఓటు హక్కు కలిపించి చట్టసభలోకి పంపిన గొప్ప వారు ప్రపంచంలో ఎక్కడ లేనివిధంగా రాజ్యాంగం రచించిన ప్రపంచ మేధావి అని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నరేందర్ గుప్తా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి ఎంపీటీసీ మల్లారెడ్డి నల్లారెడ్డి లింగారెడ్డి మల్లారెడ్డి మోహన్ రెడ్డి కృష్ణా రెడ్డి వెంకన్న రాజేందర్ నర్సిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి రాజు నవీన్ క్రాంతి రవి శేఖర్ మహేష్ ప్రవీణ్ అంబేద్కర్ కమిటీ సభ్యులు చంద్రయ్య స్వామి శ్రీనివాస్ స్వామి అర్జున్ స్వామి మౌర్య చరణ్ అనిల్ రోహిత్ తదితరులు పాల్గొన్నారు

## భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 14. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంగేమ్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు. అంబేద్కర్ చిత్రపటానికి రాజకీయ ప్రముఖులు మాజీ సర్పంచి కీసరి రామిరెడ్డి కాసుల కృష్ణ గౌడ్ వైస్ ఎంపీపీ ఉమా బాల నరసింహ స్కూల్ చైర్మన్ కొమిరి వెంకటేశం పాల్గొని పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించినారు. ప్రముఖులు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన మహానుభావులు భారతరత్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆయన రచించిన రాజ్యాంగము దయవలనే ఈరోజు భారతదేశంలో అన్ని మతాలకు చెందిన



వారికి అవకాశం అన్ని విధాలుగా కలుగుతుంది.
అన్ని మతాలవారు బిఆర్ అంబేద్కర్ ను స్మరించుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామం పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ గారి 133 వ జయంతి చేసిన కుమ్మరి కుంట్ల గణేష్



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 133వ జయంతి సందర్భంగా ఆత్మకూరు %ఎ% మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ గారి జయంతి ఉత్సవాలు ఘనంగా చేయడం జరిగింది ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ కుమ్మరి కుంట్ల గణేష్ మాదిగ గారు అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల తో సత్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు మందుల పరుశురాములు మాదిగ ఎమ్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తుప్పల స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వస్తుప్పల ఎల్లయ్య ఆత్మకూరు మండలం ఎమ్మార్పీఎస్ ఇన్చార్జ్ మేడి శ్రీనివాస్ మాదిగ పంది రవీందర్ వేముల పరమేష్ కానుకుంట్ల సారయ్య మాదిగ మండల మాదిగ మండల ప్రధాన కార్యదర్శి కదిరే నవీన్ కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎనుతల నాగేష్ గారు జెల్డి శీను తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అయ్యప్ప స్వామి పుట్టినరోజు ముగింపు ఉత్సవాలు.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం సత్తుపల్లి నందు ఆదివారం అయ్యప్ప స్వామి పుట్టినరోజు ముగింపు ఉత్సవాలలో విష్ణు దర్శనం అనంతరం ఏకశిల మహా పడి పూజ కార్యక్రమం మరియు అన్నప్రసాద వితరణ ఆలయ కమిటీ ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్ విజయకుమార్ పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆలయానికి విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. సత్తుపల్లి వాస్తవ్యులు గడిపర్తి సత్యనారాయణ రమేష్ సోదరులు ఆలయ అభివృద్ధికై 1,11, 118 రూపాయలు విరాళంగా అందజేశారు. అన్నప్రసాద కార్యక్రమంలో 1600 మంది భక్తులు పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ అధ్యక్షులు దోసపాటి అమరలింగేశ్వర రావు కార్యదర్శి బొంతు శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు వందనపు సత్యనారాయణ, దుర్వేటి శ్రీనివాస్, రావి నాగేశ్వరరావు, గుడిమెట్ల సోమేశ్వరరావు, పోలిశెట్టి శివకుమార్, రేపాక సత్య కుమార్ మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 14,వివాహ వార్షికోత్సవ సందర్భంగా పది వేల రూపాయలు విరాళంగా అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్న సింగరేణి ఉద్యోగి వృద్ధులకు సహా పంక్తి భోజనాలు ఆదివారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు అశ్వాపురం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు, వృద్ధులు ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు సామాజిక కార్యకర్త అంగోత్ మంగీలాల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు,మహానుభావుడు, అట్టడుగు వర్గాల జీవితాలలో వెలుగు నింపిన దార్శనికుడు విశాల భారతానికి మార్గదర్శకత్వం చూపిన మహనీయుని జయంతి వృద్ధాశ్రమంలో వృద్ధులు జరుపుకోవటం ఎంతో సంతోషంగా ఉందన్నారు కార్యక్రమంలో భాగంగా ముందుగా బాబా సాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, జై భీమ్ అంటూ నినదించారు, మణుగూరు ఏరియా పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ సింగరేణి కార్మికుడు తమ వివాహ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా వృద్ధులకు ఒక పూట భోజనాన్ని ఏర్పాటు చేయడం తోపాటు వృద్ధాశ్రమానికి ఇన్వర్టర్ అవసరం ఉన్నదని తెలిసి పదివేల రూపాయలు విరాళంగా అందజేశారు మంగీలాల్ చేతుల మీదుగా వృద్ధాశ్రమం నిర్వాహకులకు సొమ్మును అందజేశారు, నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆ దంపతులను వృద్ధులు ఆశీర్వచనాలు అందజేశారు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకులు షేక్ షహనాజ్, మెహ రాజ్, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి నిర్వహించిన బిజెపి నాయకులు.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం పునరంకితమవుదాం అని భారతీయ జనతాపార్టీ సత్తుపల్లి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి నిర్వహించిన బిజెపి నాయకులు.

రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి , జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్ , జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు , మండల పట్టణ అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాసరావు , ఆచంట నాగ స్వామి, షేక్ రహమతుల్లా, బానోత్ విజయ్, శివ, చీకటి వసంతరావు, పండు , ముఖ్య నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## దుప్పల్లిలో భారత రత్న, భారత రాజ్యంగ నిర్మాత శ్రీ %ణతీ%. బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 14. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దుప్పెల్లి గ్రామంలో ( సంఘసంస్కర్త జావేద్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించటం జరిగింది. జావేది మాట్లాడుతూ మన నిత్య జీవితంలో ఎప్పుడు ఆయన అడుగు జాడల్లో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరుకుంటున్నా. అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదములు.
తెలిపినారు.

## గురునాథ్ పల్లిలో భారతరత్న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 14. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గుర్నాథ్ పెళ్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను ఘనంగా జడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. జక్క స్వామి తోట భాస్కర్ కురుమస్వామి బల్ నరసింహ. జక్కభవాని తోట రమేష్ శేఖర్ రవి అశోక్.తదితరులు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ విద్యుత్ సౌదా లో ఘనంగా అంబేద్కర్ కు ఘన నివాళులు



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 14:హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని విద్యుత్ సౌధ లో ఎలక్ట్రికల్ డి ఈ వెంకట కృష్ణయ్య ఎలక్ట్రికల్ యూనియన్ స్టేట్ ప్రెసిడెంట్ రమేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 103వ జయంతి ని ఘనంగా జరుపుకున్నారు ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారత సామాజిక విప్లవ నాయకుడు రాజ్యాంగ రూపశిల్పి నవభారత నిర్మాత భారత రాజ్యాంగ రచయిత అన్నగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 జయంతిని జరుపుకోవడం సంతోషించ దగ్గ విషయమని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు ఉద్యోగస్తులు పాల్గొన్నారు

## మహనీయుడు అంబేద్కర్ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్

- "తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (14-04-2024)**
రాజ్యాంగమనే శక్తితో సామాజిక, ఆర్థిక, రాజకీయ స్వరూపాలనే మార్పు చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని మాజీ ఎమ్మెల్యే తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు.అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.అంబేద్కర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ నాయకులతో కార్యకర్తలతో మహిళలతోకలిసినివాళులర్పించారుగూడూరు పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం పార్టీ కార్యాలయం నందు జన్మదిన వేడుకలను నియోజకవర్గం ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలతో కలసి ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూబడుగు బాబాసాహెబ్ రూపొందించిన రాజ్యాంగం దేశానికి రక్షణ కవచం వంటిదన్నారు.
ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్య వ్యవస్థలను స్థాపించడంలో అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదన్నారు.
బలహీన వర్గాల అభ్యునతి కోసం పాటు పడిన మహా నేత అంబేద్కర్ అన్నారు.ఆర్థిక వేత్తగా, ప్రొఫెసర్గా, లాయర్గా, రాజ్యాంగ నిర్మాతగా ఇలాఎన్నోసేవలుఅందించానన్నారు.
దీన జనులు, దళితుల హక్కుల కోసం పోరాడిన మహానేత అంబేద్కర్ అన్నారు.ఉన్నత చదువులతో ప్రతి ఒక్కరూ ఎదగాలన్నది అంబేద్కర్ ఆశయం అన్నారు.ప్రజలందరూ బాగుపడాలి, ప్రతివర్గానికిఅవకాశాలురావాలని,చదువులో, ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో అందరికీ సమాన అవకాశాలు రావాలని రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.
ఇపుడు ఈ రాష్ట్రంలో వారు రచించిన రాజ్యాంగం అమలు కావడం లేదు వేరే రాజ్యంగం అమలు అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు,బిల్లు చెంచురామయ్య,గుండాల లీలావతి,గుండాల బారతి, ఎండి.అబ్దుల్ రహీమ్,ఏసుపాక పెంచలయ్య,పల్లి కోటేశ్వరరావు,కుంచం మల్లికార్జున్,పిట్టి నాగరాజు,అమరయ్య నాయుడు, ఎస్సీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు ఆదర్శనీయం గూడూరు అర్బన్ మండల బిజెపి అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు




**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (14-04-2024)**
బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు ఆదర్శనీయమని గూడూరు అర్బన్ మండల అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ మున్సిపాలిటీ బిల్డింగ్స్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి గూడూర్ టౌన్ బిజెపి అధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అర్బన్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ
భారత జాతికి దిక్సూచికగా నిలిచి, కోట్లాదిమంది బహుజనుల జాతకాలను మార్చిన మహా రచయిత, పాలనా దక్షుడు, అపర మేధావి, ఆర్థిక నిపుణుడు, అణగారిన జాతులకు వెలుగు తెచ్చిన వేగుచుక్క డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు.
భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి బడుగు బలహీన వర్గాలు, దళితులకు ఎంతోమందికి రాజకీయ ప్రాధాన్యం కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయాలు చిరస్మరణీయమన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్నారన్నారు.
ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు, జిల్లా కార్యదర్శి బిందు మహేశ్వర్ రెడ్డి, టౌన్ ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసరావు, రాష్ట్ర యువమోర్చా అధికార ప్రతినిధి మనోజ్ కుమార్, నియోజకవర్గ కో కన్వీనర్ నరేంద్ర, టౌన్ ఉపాధ్యక్షులు... ఐ సురేష్ బాబు, జి వి నాయుడు, మైనారిటీ మోర్చా అధ్యక్షులు.. ఎస్కె మీరా సాహెబ్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు.. కటికల సురేష్, మధిర సునీల్ కుమార్, టౌన్ కార్యదర్శులు.. కే భార్గవ్, గుంజి ప్రేమ సుందర్, వై చిట్టి, టౌన్ యువ మోర్చా అధ్యక్షులు .. శంకర్ పాల్గొన్నారు

# తిరుపతి జిల్లా గూడూరు పట్టణ అరుంధతీయ వాడలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.

### దళిత యువకులు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి ఘనంగా నివాళులు.



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (14-04-2024)**తిరుపతి జిల్లా గూడూరు పట్టణం లోని అరుంధతీయ వాడలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు, యువత ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు.ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అంబేద్కర్ యువత నాయకులు మరియు గవర్నమెంట్ రిజిస్టర్డ్ సర్వేయర్ ముని రత్నం మాట్లాడుతూ అలుపెరుగని పోరాటయోధుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అన్నారు. అంబేద్కర్ రాజకీయ వేత్తగా, న్యాయవాది గా కాకుండా భారత రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయారన్నారు. దళితుల, గిరిజన, వెనుకబడిన వర్గాలు, అందరికీ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం కలగకుండా రాజ్యాంగం రాసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని వర్ణించారు. ఇప్పటికీ ప్రపంచదేశాలు భారత రాజ్యాంగం వైపు చూస్తున్నాయి అని, దాని గొప్పతనం ఆ మహానుభావుడికే దక్కుతుంది అన్నారు. అంతేకాకుండా, దళిత, బహుజన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అని, ఆయన రాసిన రాజ్యాంగం వల్లే ఈరోజు దళిత పీడిత వర్గాలకు రాజ్యాధికారం దక్కిందని అన్నారు. పేద, దళిత, బడుగు బలహీన వర్గాల ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నప్పుడే అంబేద్కర్ ఆశయాలకు నిజమైన ఫలితం దక్కుతుంది అన్నారు. భారత రాజ్యాంగం నిర్మాత, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, అణగారిన వర్గాల్లో సాంఘిక, రాజకీయ, విద్యా చైతన్యాలను రగిలించిన స్ఫూర్తి ప్రధాత, బహుముఖ ప్రజ్ఞాశాలి భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలియజేసారు. ఆ మహానుభావుడు చెప్పిన మరో గొప్ప మాట ఏంటంటే "బోధించు, సమీకరించు, పోరాడు "అని, దీనిని అంబేద్కర్ అభిమానులు, నేటి యువత ఆదర్శంగా తీసుకొని పాటించాలన్నారు. చివరిగా న్యాయవాది గా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా, సామజిక సంస్కర్తగా, రాజ్యాంగనిర్మాత గా, భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ అని తెలియజేసారు. ఈరోజు భారత దేశం లో ఏ మూల చూసినా, ఏ పల్లెల్లో చూసినా, పట్టణం లో, నగరాల్లో కూడా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్న విషయం అందరికి తెలుసునని, ముఖ్యంగా యువత అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలు ఆదర్శంగా తీసుకొని పాటించాలని తెలియజేస్తూ మరో సారి అంబేద్కర్ కి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పారి బాబూరావు, పి. వెంకటేష్, కె. పోలయ్య, పి. రేవంత్, ఎస్. శివ, పి. ముని గిరీష్ లు పాల్గొన్నారు....

## ఘనంగా చిన్నంబావి మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



- నశించాలి కుల వివక్ష అంతమయ్యే వరకు
- వర్ధిల్లాలి భారత రాజ్యాంగం
- రాజ్యాంగం మారుస్తాం అన్న వారిని తరిమికొడదాం
- మహనీయుడు మేధావి అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దాం
- చిన్నంబావి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మంత్రి జూపల్లి ప్రధాన అనుచరులు

**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** సమసమాజ నిర్మాణం కోసం అనుక్షణం కృషి చేసిన మహనీయుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించిన చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు మరియు మాదిగ దండోరా నాయకులు అంబేద్కర్ సంఘం నాయకులు బహుజన సమాజ్ పార్టీ నాయకులు చిన్నంబావి మండల కేంద్రంలో భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వివిధ పార్టీల కుల సంఘాలు , మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు కాంగ్రెస్ అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ అట్టారానితనం మిద అలుపెరుగని పోరాట చేసిన మహోన్నతమూర్తి న్యాయకోవిదుడు ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరము ఆర్థిక వేత్త బహుముక ప్రజ్ఞశాలి భారత రాజ్యాంగ రూపకర్తన అని ఈ మధ్యలో కొన్ని రాజకీయ పార్టీ నాయకులు రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్తున్నారు అటువంటి పార్టీల నాయకులను ఊర్లోకి రాకుండా తరిమి కొట్టాలని వారు మాట్లాడుతూ పిలుపునిచ్చారు ఈ జయంతి కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు పెబ్బేటి రామచంద్రారెడ్డి ఈటిక్యాల కృష్ణప్రసాద్ యాదవ్ జంగ బిచుపల్లి యాదవ్ పసుపుల రంజిత్ కుమార్ పెబ్బేటి తేజారెడ్డినంది పుల్లారెడ్డి వడ్డెమాన్ బిచ్చన్న మునిస్వామి తగరం కల్లు శ్రీను డి న్ కృష్ణ రవీందర్ గౌడ్ తగరం మైబూసి మధు రత్నగిరి కాలనీ యువకులు అంబేద్కర్ సంఘం మండల ఉపాధ్యక్షుడు తగరం కురుమయ్య మాదిగ దండోరా చిన్నంబావి మండల అధ్యక్షుడు రమేష్ బీఎస్పీ మండల నాయకులు వెంకటేష్ తదితరులు ఈ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు

## వరంగల్ సిసిఎఫ్ భీమా నాయక్ ఆకస్మికంగా పర్యటన.




**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్ .** సత్తుపల్లి అటవీ డివిజన్ ఏరియాలో వరంగల్ సిసిఎఫ్ భీమా నాయక్ ఆకస్మికంగా ఆదివారం పర్యటించారు .ఈ సందర్భంగా పెనుబల్లి మండలంలోని గొల్లగూడెం సత్తుపల్లి మండలంలోని చెరుకుపల్లి నర్సరీ సత్తుపల్లి మున్సిపాలిటీలోని నీలాద్రి అర్బన్ పార్కులను సందర్శించారు .అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు కాపాడుకునేందుకు ఈ వేసవిలో తాగనీరు సమృద్ధిగా సరఫరా చేయాలని సూచించారు. సాసర్లలో నీటిని సమర్థిగా నింపాలని సూచించారు. వెంట సిద్దార్థ విక్రం సింగ్, ఎఫ్ డిఓ వీ. మంజుల, రేంజర్ స్నేహలత, ఇతర అధికారులు ఉన్నారు.

## హుజూర్ నగర్ అడ్డరోడ్డు తిలక్ నగర్ లో ఘనంగా అంబేద్కర్ 133 వ జయంతి ఉత్సవాలు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి ( రామయ్య) ఏప్రిల్ 14:**సూర్యపేట జిల్లా
హుజూర్ నగర్ లోని యు అడ్డరోడ్డు సెంటర్ తిలక్ నగర్ లోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా, అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో ఘన నివాళులర్పించడం జరిగింది మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావు అంబేద్కర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు కోళ్ల పూడి యోహాన్ కోళ్ల పూడి దయాకర్ లు. అధ్యక్షతన నిర్వహించడమైనది ఈ సందర్భంగా కోళ్ల పూడి యోహాను దయాకర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అనగారిన వర్గాల ప్రజలందరికీ ఆదర్శవంతుడు మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించిన యోధుడు దళితులు అంటే వెనకబడ్డ వారు కాదు చరిత్ర సృష్టించగలరని నిరూపించిన మహానుభావుడు ప్రతి ఒక్క పౌరుడు ఓటు వేయాలని చట్టసభలో భారత రాజ్యాంగంలో ఏర్పాటు చేసినటువంటి మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ. భారత సామాజిక చైతన్య విప్లవ నాయకుడు రాజ్యాంగ రూపశిల్పి, నవ భారత నిర్మాత చైతన్య భారత రాజ్యాంగ రచయిత, అణగారిన వర్గాలలో, సాంఘీక, రాజకీయ, నిత్య సమర శేలి, భారతరత్న డా,,బాబా సాహెబ్ అంబేద్కర్ ,చరిత్ర తత్వశాస్త్రాలు ఆమూలాగ్రం అధ్యయనం చేసి ప్రజల ఆర్తిని అందుకొని అసమానతలు,ఆర్ధత, ఆకలి పై అవిశ్రాంత పోరాటం చేసి నవ భారత నిర్మాణానికి పునాదులు వేశారని అన్నారు. సమగ్రమైన మార్పుకు అనేకమైన సామాజిక రాజకీయ ఉద్యమాలు ప్రయోగాలు కలిపించిన ఏకైక వ్యక్తిగా అంబేద్కర్ నిలిచారన్నారు. మహిళా హక్కులు పౌర హక్కులు తో పాటు స్టేట్ సోషలిజానికి బీజం వేశారని అన్నారు. అత్యుత్తమమైన భారత రాజ్యాంగాన్ని ప్రజలకు అందించి సమ్మిళిత రాజ్య స్థాపనకు బలమైన పునాదివేశారన్నారు, ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల పట్టణ కమిటీల అధ్యక్షులు కార్యదర్శులు నాయకులు మహిళా మహిళా సంఘాలు అందరి సహాయ సహకారాలతో. పివి రావు మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు పోతుల జ్ఞానయ్య. జిల్లా కార్యదర్శి ఇట్టి మల్ల బెంజిమెన్. జిల్లా ఉపాధ్యక్షులు గొట్టిముక్కల రాములు. గొల్లపూడి కళ్యాణ్ మామిడి ఇమ్మానియేలు గొల్లపూడి ఏసురత్నం డేవిడ్ జిల్లా కార్యదర్శి దాసరి పున్నయ్య. కొమ్ము శీను. దాసరి ధనమూర్తి, బోల్లెద్దు ధనమ్మ జైలు. చిలక బత్తిని సౌజన్య ధనంజయ్. లచ్చి మల్ల నాగేశ్వరరావు, కోల్లపూడి చంటి శ్రీనాథ్.పాలడుగు రాజు. చప్పిడి సైదులు. రాష్ట్ర అధ్యక్షుడు లచ్చి మల్ల నరసింహారావు. రాష్ట్ర అధ్యక్షురాలు సరూప. అంతోటి జ్యోతి. రాష్ట్ర కార్యదర్శి చప్పిడి సావిత్రి.పాశం నరసింహారావు. జెట్టి ప్రసాద్. ఇట్టి మల్ల శీను. బోల్లెద్దు నారాయణ. తాళ్ల ప్రసాద్.వీసం రాములు. తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ మాల ఐక్యత ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుక

- హక్కుల కోసం బిచ్చం ఎత్తకండి పోరాడి సాధించాలి
- అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మీసాల శరత్




**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుక హుజూర్ నగర్ పట్టణంలోనీ మెయిన్ రోడ్ నందుగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షులు మీసాల శరత్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని.
భారత రాజ్యాంగ నిర్మానంలో ఆయన చేసిన కృషి చాలా గొప్పదనీ కొనియాడారు.
దళితుల గిరిజన హక్కుల కోసం అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని పట్టణ దళిత నాయకులు కొనియాడారు.
ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామల శివారెడ్డి 11వార్డ్ కౌన్సిలర్ కస్తాల శ్రావణ్ జాతీయజెండా ఆవిష్కరించారు. అంబేద్కర్ ఆశయాలను సాధిస్తామనీ కొనియాడారు.
ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగి. బయ్యరపు రామరావు మాజీ జడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు మాజీ ఎంపీటీసీ చింతిర్యల నాగయ్య మాజీ ఎంపీటీసీ ఈట్టిమల్ల శ్రీను. పట్టణ అంబేత్కర్ కమిటీ మాజీ అధ్యక్షుడు ఈట్టిమళ్ళ బెంజి. మంద వెంకటేశ్వర్లు.మూసిని వెంకటేశ్వర్లు. కస్తాల ముత్తయ్య. మేళ్లచెరువు ముక్కటి. కస్తాల సైదులు. మేళ్లచెరువు లక్ష్మయ్య. యడవల్లి వీరబాబు. మంద నాగరాజు. మీసాల తిరుపతిరావు. రెడపంగు రాము. కస్తాల రవీంద్ర. పల్లె క్రాంతి. మేళ్లచెరువు సతీష్. కందుకూరి రాము. రెడపంగు రాజేష్. మేళ్ళచెర్వు సురేష్. మే ళ్లచెర్వు నాగేంద్రబాబు. సోమపంగు రవిద్ర. నరసింహారావు. తదితరులు పాల్గొని అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు.

# కా..జార్జిరెడ్డి స్ఫూర్తితో మతోన్మాదాన్ని ప్రతిఘటిద్దాం.పి డి ఎస్ యు

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 14,**
కొత్తగూడెం పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) ఆధ్వర్యంలో ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాత కా..జార్జిరెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా తన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ఏ సాంబ పాల్గొని మాట్లాడుతూ......

ఉస్మానియా యూనివర్సిటీలో పరిశోధక విద్యార్థిగా అణు భౌతిక శాస్త్రంలో బంగారు పతకం సాధించిన గొప్ప మేధావి జార్జిరెడ్డి అని తెలుగు నేలపై జరిగిన వివిధ రైతాంగాల, ప్రజల పోరాటాల స్ఫూర్తి, చేగువేరా ఉత్తేజంతో అసమానతలు లేని సమాజాన్ని కాంక్షిస్తూ జ్ఞానానికి మూలమైన చదువులో మార్పు రావాలని కోరుతూ నాడు ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న అరాచకాలకు పెత్తందారి పోకడలకు వ్యతిరేకంగా పిడిఎస్ అనే సంస్థను స్థాపించి ప్రగతిశీల ఉద్యమాలకు అధ్యం పోసాడని ఈ క్రమంలోనే మతోన్మాద గుండాలు జార్జి ఎదుగుదలను ఓర్చుకోలేక 1974 ఏప్రిల్ 14న ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి ఎన్నికల ప్రచారంలో ఉన్న కా..జార్జిరెడ్డిని అత్యంత క్రూరంగా హత్య చేశారని నాడు జార్జిరెడ్డిని భౌతికంగా వారు హతమార్చారే తప్ప నేటికీ జార్జిరెడ్డి పోరాట స్ఫూర్తి విద్యార్థులను వెన్నంటే ఉందని జార్జిరెడ్డి స్ఫూర్తితో నాడు-నేడు అనేకమంది విద్యార్థిలు ఉద్యమాల్లోకి వచ్చారని నాడు జార్జి రెడ్డిని హత్య చేసిన మతోన్మాద శక్తులే నేడు దేశంలో అధికారంలో ఉన్నారు



అని పార్లమెంటరీ నియంతృత్వ ధోరణి అవలంబిస్తూ బ్రాహ్మణీయ హిందుత్వ భావజాలాన్ని పెంచుతూ నూతన విద్యా విధానం పేరుతో విద్యను కాషాయీకరణ చేయాలని చూస్తున్నారని శాస్త్రీయ భావజాలంతో ముందుకు వెలిసిన సమాజాన్ని మూఢత్వంతో నింపి మతం పేరుతో అధికారాన్ని చేపట్టాలని మతోన్మాద శక్తులు చూస్తున్నట్టు దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కార్పొరేటు శక్తులకు దారాదత్తంగా అప్పజెప్పి %జూూూ, చీ=జ% ల పేరుతో ప్రజల మధ్య విభజన రేఖను గీస్తున్నారని దళితుల మీద మైనార్టీ వర్గాల మీద దాడులు జరుగుతున్న మౌనాన్ని ప్రదర్శిస్తూ మతం పేరుతో అధికారం చేపట్టాలని చూస్తున్నట్టు ఇలాంటి మతోన్మాద శక్తులను మనం వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని అదే తరుణంలో నూతన విద్యా విధానాన్ని కూడా వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జె గణేష్, ప్రియంక, రాజు, సంతోష్, సౌధర్య తదితరులు పాల్గొన్నారు.

# నిత్య పోరాట ఉత్తేజం కా..జార్జిరెడ్డి.

పి డి ఎస్ యు..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 14,**
ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధన విద్యార్థి, అణు భౌతిక శాస్త్రంలో బంగారు పతకం సాధించిన ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాత కా..జార్జిరెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా ఈరోజు ఇల్లందు పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) ఆధ్వర్యంలో కా..జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోశాధికారి జె,గణేష్ మాట్లాడుతూ........

1974 ఏప్రిల్ 14న ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల ఎన్నికల ప్రచారంలో ఉన్న కా..జార్జిరెడ్డిని మతోన్మాద శక్తులు దొంగ చాటున దాడి చేసి అతి క్రూరంగా హత్య చేశారని కా..జార్జిరెడ్డి పోరాడే శక్తులకు నిత్య పోరాట ఉత్తేజమని 52 ఏళ్ల క్రితం మతోన్మాదుల చేతుల్లో హత్యకు గురైనప్పటికీ నేటికీ తన స్ఫూర్తి కొనసాగుతూనే ఉందని నాడు జార్జిని హత్య చేసిన మతోన్మాద శక్తులే నేడు దేశంలో అధికారంలో ఉంటూ పార్లమెంటరీ నియంతృత్వ ధోరణి అవలంబిస్తూ విద్యను కాషాయకరణ చేస్తున్నారని నూతన విద్యా విధానం పేరుతో విద్యార్థులను మతోన్మాదులుగా తయారు చేయాలని చూస్తుందని దేశంలో సీ ఏ ఏ, ఎన్ ఆర్ సీ, పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నారని దేశ అభివృద్ధిని మూడత్వం లోకి నెడుతూ దేశాన్ని తిరోగమనం లోకి తీసుకెళ్తున్నారని ఫాసిజం రోజు రోజుకు పెరిగిపోతున్న ఈ తరుణంలో జార్జిరెడ్డి పోరాట స్ఫూర్తి మనం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని దేశంలో ముంచుకొస్తున్న ఫాసిజంని, విద్యా కాషాయ కరణను ప్రతిఘటించాలని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దు, రాజు, వినయ్, నవీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుక ఘనంగా

**చేగుంట ఏప్రిల్ 14 ( సి కే న్యూస్ )**చేగుంట మండల కేంద్రంలో ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 133వ జయంతిని ఘనంగా నిర్వహించారు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గారు దళిత బహుజనులకు విద్యా ఉద్యోగ రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించిన గొప్ప మహానేత డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ గారు జయంతి వేడుకల్లో చేగుంట పట్టణ నాయకులు ఎర్ర యాదగి పుర ఆగమయ్య బక్క దశరథ %ూ దీ ×% సత్యనారాయణ అయిత పరంజ్యోతి సిరిగోజి సత్యనారాయణ స్టాలిన్ నరసింహులు కర్నే రాములు కర్నే లచ్చయ్య కర్ణ బాబు సాదు తదితరులు పాల్గొన్నారు



# కబ'డ్డీ' షురూ...!

- అంతర్ జిల్లాల స్థాయిలో పోటీల నిర్వహణ
- కబడ్డీ కూతతో పోటీలను ప్రారంభించిన దయాకర్ రెడ్డి



**కూసుమంచి సీ కే న్యూస్ :** శ్రీరామనవమికి మూడురోజుల ముందే పాలేరు నియోజకవర్గంలో ఆహ్లాద వాతావరణం నెలకొంది. కూసుమంచి మండలం జీళ్లచెర్వుకు చెందిన పొంగులేటి యువసేన కమిటీ ఆధ్వర్యంలో అంతర్ జిల్లాల స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ఆదివారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కబడ్డీ కూత కూసి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామీణ క్రీడ కబడ్డీకి తొలి ప్రాధాన్యత ఇస్తూ పోటీలకు శ్రీకారం చుట్టిన కమిటీ సభ్యులను అభినందించారు. ఆహ్లాద వాతావరణంలో పోటీలను ముగించాలని కోరారు. పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం ఉంటుందని దయాకర్ రెడ్డి హామీ ఇచ్చారు.

# డా" బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

**ఎస్పీ రోహిత్ రాజు.**

**జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 14,**డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత,దళిత హక్కులకు మార్గదర్శకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

జిల్లా ఎస్పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ డా.భీంరావ్ రాంజీ అంబేద్కర్ ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది,ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త అని, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు.స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి,రాజ్యాంగ శిల్పి అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి,అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి మన దేశానికి దిశానిర్దేశం చేసిన మహానీయుడని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా,స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, ఎస్పి ఇన్స్పెక్టర్ నాగరాజు, సీఐలు వెంకటేశ్వర్లు, రమేష్,కరుణాకర్ మరియు ఆర్ఐలు రవి, నర సింహారావు, సుధాకర్,కృష్ణారావు, నాగేశ్వరరావు మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా 133వ అంబేద్కర్ జయంతి వేడుకలు.



**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 14.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామంలో అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ఆధ్వర్యంలో.

నిర్వహించినారు. రాజకీయ ప్రముఖులు మాజీ సర్పంచి కీసరి రాంరెడ్డి కాసుల కృష్ణ గౌడ్ జిల్లా నాయకులు బిజెపి పార్టీ మంద నరసింహ. స్కూల్ చైర్మన్ కొమిరి వెంకటేశం. 253వ బూతు అధ్యక్షులు జంగయ్య 224 బూత్ అధ్యక్షులు ఇస్తారు గంగపురం భాస్కరు మండలం ఉపాధ్యక్షులు బిజెపి పార్టీ మాజీ. బిజెపి పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశం నరేష్.పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించినారు వారు మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి పౌరుడు కు ఓటు హక్కు కలిగించిన మహానుభావులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడినారు.

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న. సంఘసంస్కర్త.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి.అంబేద్కర్ కు ఘనంగా జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 14,**భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, బొలిశెట్టి రంగారావు, ఎండి నవాబ్, చుక్కా సుధాకర్, తాళ్ల రవికుమార్, చింతాడి రామకృష్ణ, చాట్ల రవి, ముద్దా పిచ్చయ్య, బుయ్యని శ్రీను, ప్రసాద్ రాజు, మల్లా ప్రతాప్, రాయల శ్రీను, కాపుల శ్రీను, పుల్లారావు, యూత్ గాడి విజయ్, ఆకుల వెంకట్ ,పుల్లగిరి నాగేంద్ర, ప్రవీణ్, కాసింబి తదితర నాయకులు పాల్గొన్నారు...

# బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 14,**
బూర్గంపహాడ్ మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ యందు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి పండుగ మహనీయుల జయంతి పర్వదిన మహోత్సవములు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ అందరివాడని కుల మత వర్ణ వర్గ లింగ బేధాలు లేకుండా అందరికీ సమాన రాజ్యాంగ హక్కులు కల్పించిన గొప్ప మానవతావాది అని కొనియాడారు . 1947 అక్టోబరు 10న భారత పార్లమెంటు విధాన పరిషత్తులో హిందూ కోడ్ బిల్ ద్వారా మహిళలకు ఆస్తి హక్కు, వితంతు పునర్వివాహ హక్కు , దత్తత హక్కు , విద్యా హక్కు, ఉద్యోగ అవకాశాల్లో 33% రిజర్వేషన్లు, అన్ని రంగాల్లో పురుషులతో సమాన అవకాశాలు కల్పించే ఉద్దేశంతో రూపొందించి కొన్ని సంవత్సరాల చర్చల అనంతరం బిల్లు ఆమోదించకపోవడం వలన 1951 సెప్టెంబర్ 27న కేంద్ర న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన గొప్ప మహిళా పక్షపాతి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ కే వి రమణ , అధ్యక్షులు భూపల్లి నరసింహారావు, బూర్గంపహాడ్ ఎంపీడీవో రమణారెడ్డి , చర్ల ఎంపీడీవో ఈదయ్య, విగ్రహ దాత బొళ్ళ వెంకటేశ్వర్లు, రిటైర్డ్ హెడ్మాస్టర్ కొండ్రు వెంకటేశ్వర్లు, మంద నాగరాజు, తాళ్లూరి జగదీశ్వరరావు, ఇరుగు ఈశ్వరరావు, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, గాడిద దామోదర్ , కాకర్ల రమణయ్య, కుమ్మరిపల్లి నాగరాజు , కొమ్ము పాపయ్య, చిప్పా రాజు, పుట్టి ప్రసాద్ , తోకల వెంకటరమణ, తోకల ముత్యాలరావు , కేసుపాక రవి వర్మ, తోకల నాగరాజు , అలవాల దుర్గాప్రసాద్, కేసుపాక రాజేష్, పసుపులేటి సత్యనారాయణ , అయ్యోరి శ్రీహరి, బొల్లు సంపత్, కేసుపాక మల్లేశ్వరరావు, కనుకు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పాలితులు పాలకులు కావాలన్నదే అంబేద్కర్ ఆశయం

**ఖమ్మం ఏప్రిల్ 14 సీ కే న్యూస్** జనాభాలో అత్యధిక శాతంగా పాలి తు లైన ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీలు పాలకులు కావాలన్నదే మన దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కార్యాలయంలో ఆదివారం బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి కార్యక్రమం లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోతు బద్రు నాయక్ అధ్యక్షతన జరిగింది. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి , చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ , ప్రభుత్వ వైద్యులు డాక్టర్ కె వి కృష్ణారావు , వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ మనవడు రామచంద్రయ్య , ముని మనవరాలు శ్వేత , అంబేద్కరిస్ట్ గుంతేటి వీరభద్రం , ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఎస్ కే. నజీమా మాట్లాడుతూ ప్రశ్నించకుంటే బానిసలుగా మిగిలిపోతామని , మనం పాలి తు లు గా కాకుండా పాలకులు గా మారాలన్నదే అంబేద్కర్ ఆశయం అన్నారు. కేవలం దళితుల ఆర్థిక సామాజిక రాజకీయ సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన బాబాసాహెబ్ విద్య ద్వారానే చైతన్యం చెందుతారని , ఆ విద్య మహిళలకు కూడా అవసరమేనని భావించి అందుకు అనుగుణంగా పాటుపడిన దార్శనికుడు ఆయన అన్నారు. మన హక్కుల సాధన కోసం రాజ్యాంగంలో ఎన్నో చట్టాలను తీసుకొచ్చిన అంబేద్కర్ మహనీయుడు ... చదువుకోండి , సంఘటితం కండి , పోరాడండి.. మీపై మీరు విశ్వాసం పెంపొందించుకోండి తద్వారా మనకు ఓటమి అంటూ ఉండదని చెప్పిన విషయాలను ప్రస్తావించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి ఆలోచనపరుడు ,తత్వవేత్త , రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా ఆయన గొప్ప మానవతా వాది అని కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరోచితం పోరాటం సలిపిన చిట్యాల ఐలమ్మ మహిళలకు , వారి ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాత అని, ఆమె చూపిన పోరాట మార్గంలో , అంబేద్కర్ ద్వారా లభించిన హక్కుల పరిరక్షణకు నేటి సమకాలీన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. చిట్యాల ఐలమ్మ మనవడు రామచంద్రయ్య తో పాటు మనవడు మనవరాలు



రాము శ్వేత లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మహాత్మ సావిత్రిబాయి పూలే వీరనారి మహిళా సంఘం అధ్యక్షురాలు ఉపేంద్రబాయి , ప్రధాన కార్యదర్శి ఝాన్సీ , రిటైర్డ్ సిఐ నాగయ్య , నాగేశ్వరరావు , హనుమంతరావు, శివ నాయక్ , విజయ్ కుమార్, పగిడిపల్లి నాగేశ్వరరావు , వెంకటరమణ లు ప్రసంగించగా కార్యక్రమంలో గూగులోతు రవీందర్ నాయక్ ,కృష్ణవేణి ,దీన కుమారి , నాగేంద్ర కుమార్ , శ్రీదేవి , చందు ,నాగమణి ,పద్మ ,సుజాత , వీరన్న నాయక్ ,బట్టు రాజేంద్ర ,గోపాలరావు ,శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.